# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 07 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 251 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

**పలు రూట్లలో ప్రకటించిన దక్షిణమధ్య రైల్వే**

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ/చర్లపల్లి నుంచి శ్రీకాకుళం

మిగతా1 2లో..

## బిఆర్ఎస్ శకం ముగిసింది

**వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు**
**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం**

ఆదిలాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన

మిగతా 2లో..



# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

## అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా

**అభివృద్ధికోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం**

- ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం
- అందుబాటులోకి ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని

మిగతా 2లో..

# త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

- ప్రధాని నరేంద్ర మోదీ
- కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమి
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినతి
- చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ






హైదరాబాద్, జనవరి 6 (ప్రజాజ్యోతి): భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది.

మిగతా 12లో..

## హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్

మిగతా 12లో..

# భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ

## రెండు కేసులు నమోదు... ధృవీకరించిన అధికారులు

- భయాందోళనలు ప్రజలు
- బెంగళూరులో హెచ్ఎంపీవీ వైరస్
- ప్రత్యేక సమావేశమైన కర్ణాటక ప్రభుత్వం
- పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు



న్యూఢిల్లీ,జనవరి 6(ప్రజాజ్యోతి) : కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్

మిగతా 2లో..

### చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన
- దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా

న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉ ంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ

మిగతా 2లో..

## మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు

**భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్**
**సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం**

ముంబై,జనవరి6(ప్రజాజ్యోతి): కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది.

మిగతా 12లో..

## ఈనెల 9న విచారణకు హాజరుకావాలి

**కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు**

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు..

మిగతా 12లో..

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

## తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం

## మరో ఆరుగురి పరిస్థితి విషమం

## బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు



రాయపూర్,జనవరి6(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుం డగా.. వారిని లక్ష్యంగా చేసుకొని

మిగతా 2లో..

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5వేలు చేయాలి

**ఆదాయ పరిమితిని రూ.10లక్షలు పెంచాలి**

**నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి**

న్యూఢిల్లీ,జనవరి6(ప్రజాజ్యోతి): ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని

మిగతా 12లో..



# సంపాదకీయం

## లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం !


లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపఽ లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు.


పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

## చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది' అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఓఖు పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.





# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర



మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్– బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఢ తెలిపారు.

దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ –దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాడ్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ

మొదటిపేజీ తరువాయి..

మెటాన్యూమోవైరస్‌ను(హెచ్ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011–12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి. హెచ్ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికం. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది. హెచ్ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా? హెచ్ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

మొదటిపేజీ తరువాయి..



ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

### వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిరర్ణయం
### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు

నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన ప్రక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ శకం ముగిసింది

మొదటిపేజీ తరువాయి..

మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ–కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

రోడ్ మధ్య ఆరు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. జనవరి 11, 12, 15, 16 తేదీల్లో కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. అలాగే, చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డుకు 8, 9 తేదీల్లో రెండు రైళ్లు సర్వీసులందిస్తాయి. కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ (07615) రైలు జనవరి 11, 15 తేదీల్లో సాయంత్రం 5.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకుంటుంది. అలాగే, జనవరి 12, 16 తేదీల్లో శ్రీకాకుళం రోడ్ నుంచి మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.35 గంటలకు కాచిగూడ చేరుకోనుంది. ఈ రైలు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది. ఈ రైలులో అన్నీ థర్డ్ ఏసీ కోచ్‌లే. చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు (07617) జనవరి 8న చర్లపల్లిలో రాత్రి 7.20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకోనుంది. అలాగే, శ్రీకాకుళం రోడ్– చర్లపల్లి (07618) రైలు.. జనవరి 9న మధ్యాహ్నం 2.45 గంటలకు శ్రీకాకుళంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ. శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది.

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

హైదరాబాద్,జనవరి6(ప్రజాజ్యోతి): ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను

వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు.

# జనహిత అన్నపూర్ణ 306 వ సారి అన్నదాన కార్యక్రమం

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి)

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 306 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 306 వ సారి దాత చిన్నారి దుర్గం రితస్వి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు దుర్గం రవళి-ప్రశాంత్ దంపతులు, అక్కయ్య:ప్రవస్వి, నానమ్మ తాతయ్య: దుర్గం సరోజ- కీ.శే.శ్రీనివాస్ గార్లు అమ్మమ్మ తాతయ్య: మందల లక్ష్మీ- కీ.శే. సమ్మిరెడ్డి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వము రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

కాగజ్ నగర్ టౌన్, జనవరి 6 (ప్రజా జ్యోతి):

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ హితవు పలికారు .సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సీఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణం లోని రిటైర్మెంట్ భవన్ లో మతోన్మాదం- రాజ్యాంగం పరిరక్షణ అనే అంశంపై జరిగిన సెమినార్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రాన్ని అమలు చెయ్యాలి అనీ ప్రయత్నం చేస్తుంది అనీ రాజ్యాంగం హక్కులు కల్పించింది అనీ దాన్ని రద్దు చేసి వాటిని అరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. మతాల మధ్య విద్వేషాన్ని సృష్టించే ప్రయత్నం చేసి ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులే ప్రయోజనం పొందుతున్నాయని , కార్మికులు రైతులు ,సామాన్య ప్రజలు ఎలాంటి ప్రయోజనం పొందడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత ,ఎనిమిది గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కులు అగమ్యగోచరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాలలో కార్మికులు




పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం రద్దుచేసి 12 గంటల పని దినాన్ని అమలులోకి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు .అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న రైతు ప్రేమ అని చెప్పుకుంటున్న మన ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోవడంలేదని విమర్శించారు .మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్ 10000 రూపాయలు అందించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని ,తమ నిజమైనా దేశభక్తిని చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చేతల్లో బహుళ జాతి కంపెనీలకు సేవలు చేస్తూ మాటల్లో మాత్రం దేశభక్తి గురించి గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. అంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులు, క్షేత్ర సహాయకులు ,వివోఏలు తదితర పథకాలలో పనిచేస్తున్న కార్మికులకు



కనీస వేతనం అమలు చేయకుండా శ్రమదోపిడికి ప్రభుత్వాలే పాల్పడుతున్నాయని విమర్శించారు . ఈ సెమినార్ కు సిఐటియు జిల్లా అధ్యక్షులు జె రాజేందర్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మల్లేశ్వరి, ఆశా యూనియన్ జిల్లా పద్మ ,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు మాయ , బిల్డింగ్ యూనియన్ నాయకులు గౌస్,మధు, తదితరులు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు

# అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

కాగజ్ నగర్ టౌన్, జనవరి 6 (ప్రజా జ్యోతి):

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ లోని తిలక్ నగర్ లో గల బీసీ సంఘం భవనంలో తెలంగాణ మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి నికోడే



అర్జున్ కుమార్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేండే నాందేడ్, నాగోష హనుమంతు, మొర్లే నానాజీ, మోర్లే పోచయ్య, ధర్మయ్య పాల్గొన్నారు. అనంతరం వీరంతా కలిసి ఎలక్షన్ కమిటీ సభ్యులు మొర్లే విజయ్ గారికి నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది.

# ఘనంగా ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సుఉత్సవాలు

## ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ

బెల్లంపల్లి, జనవరి 96(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లాబీతాందూర్ మండలం లో రేపేళ్ల వాడ పెగడపల్లి రోడ్డు లో ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో అజ్మీర్ ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సు ఉత్సవాలు జరిగాయి గంధం కార్యక్రమం మరియు ఫాతియా ఖాని, అన్నదానం





కార్యక్రమం జరిపించారు ఈ సందర్భంగా దర్బార్ గురువు మరియు ట్రస్ట్ అధ్యక్షుడు సుఫీ సమీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందం గా వవుండాలని దువా చేసారు మరియు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కూడా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో మురిదులు, కలిఫలు మత గురువులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా పూలజీ బాబా సంస్థాన్ వార్షికోత్సవం

బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతి పరిధిలోని ఇన్కర్ పల్లి గ్రామంలో గల పూలజీబాబా సంస్థాన్ ఆలయ వార్షికోత్సవన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాన్



అధ్యక్షులు ఆడేం నాగోరావ్ మాట్లాడుతూ ప్రజలందరూ పూలజీ బాబా చూపిన సన్మార్గంలో నడవాలని వారు చూపిన ధ్యానన్ని బావి తరాలకు అందించాలని పేర్కొన్నారు. అలాగే చెడు వ్యసానాలకు మత్తు పనియాలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ధ్యాన మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు. ఈ క్రమంలోని ద్వాజరోహన కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండూబా దేవరావు, గ్రామపటేల్ ఆడేం జూగాదిరావ్, సర్మేడి ఆడేం భీంరావ్, మాడవి లాల్ దేవ్ టీచర్, పంద్రం శంకర్ ఆడేం పొల్లు అర్క లక్ష్మాన్ శంభు శేఖర్ విగ్నేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతు భరోసా సాయం కింద ఎకరాకు, రూ. 15000 ఇస్తానని హామీ ఇచ్చి

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 6 జనవరి

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు %దీ=ూ% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు బజార్హత్నూర్ మండల కేంద్రం లో రైతు బందు ఎకరాకు 15 వేలు అని చెప్పి 12 వేలు ఇస్తాను అని చెప్పడం సిగ్గుచేటు అని ఇంకా పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కానందున రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతామని బి ఆర్ ఎస్ నాయకులు మీడియా సమావేశం లో నిరసిస్తూ రైతులకు సంఘీభావం తెలిపారు,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని ఇచ్చిన హామీలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో బజారహత్నూర్ మండల అధ్యక్షులు కానిందే రాజారామ్ మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిలుకూరి భూమయ్య ,అరుణ్ ,ప్రకాష్ ,జనార్ధన్ మండల



రైతులు నాయకులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఆదిలా బాద్ జిల్లా అభివృద్ధి

## జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి)

అందరి సహకారంతో ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రోడ్లు భవనాలు గ్రామీణ నీటిపారుదల మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర పంచాయితిరాజ్, గ్రా మీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూ య సీతక్క సోమవారం ఆది లాబాద్ జిల్లాలో పర్యటించి ప లు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన, ప్రారం భోత్సవాలను ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్, ఎమ్మెల్సీ దం డే విఠల్, ఎంఎల్ ఏ పాయల్ శంకర్ , జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్ట ర్ అభిగ్యాన్ తదితరులతో కలి సి ప్రారంభించారు.సోమవారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్ లో ఏర్పాటు చేసిన ఇంది రా మహిళా శక్తి క్యాంటీన్ ను, దస్నాపూర్ సమీపంలోని చిలు కూరి లక్ష్మీ నగర్ లో బిసి స్టడీ సర్కిల్ కొరకు టి యుఎఫ్ ఐ డిసి పనులు, పీహెచ్ సి భవన నిర్మాణానికి శంఖుస్థాపన, మా వల ఎంపిడిఓ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణ పనులకు శంఖుస్థాపన, మావల మండలం దుబ్బగుడ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని ర్మాణ పనులకు మంత్రి సీతక్క శంఖుస్థాపన చేశారు. సోమ వారం పట్టణంలోని రిమ్స్ హా స్పిటల్ లోని ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ ను, కైలాస్ నగర్ ఎంఎల్ ఏ క్యాంప్ కార్యాలయం ఎదు రుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను బాధితుల కు మంత్రి సీతక్క అందజేశా రు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భా గంగా బైక్ ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి, హెల్మెట్ లను వ హన దారులకు మంత్రి సీతక్క అందజేశారు. అనంతరం మ హిళా వికాస జిల్లా సమైఖ్య నూతన భవనాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మొదటగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి, ద స్నాపూర్ ప్రాంతంలో 10.53 కోట్ల రూపాయలతో చేపట్టే బీ టి రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మా ణం పనులకు, మావల మండ ల కేంద్రంలో ఎంపీడీవో కార్యా లయం లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు శంఖు స్థాపన చేసి ప్రతి మండలంలో ఒక మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అంచ నా వ్యయం ఒక కోటి రూపా యలతో చేపట్టే పనులకు, ఆ మె భూమి పూజ చేసి పనులు ప్రారంభించి రిమ్స్ దవాఖానా లో మహిళ శక్తి క్యాంటీన్ ఏ ర్పాటు చేయడం జరిగిందని, ఆ తర్వాత మున్సిపల్ పట్ట ణంలో వివిధ అభివృద్ధి కార్య క్రమాల కోసం కేటాయించబడి న 10 కోట్ల నిధులతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆ యొక్క శంకు స్థాపనలు చేసుకుని రాబోయే అనతి కాలంలోనే తొందరగా ని ర్మాణాలు చేపట్టి ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరుగుతుం దని, అదేవిధంగా మోడల్ ఇం దిరమ్మ ఇండ్లు శంకుస్థాపన చే యడం జరిగిందని, ప్రజలంద రూ కూడా ఒకే మోడల్ ఇల్లు కట్టుకుంటే ఖర్చు గాని ఇతర ఇబ్బందులు లేకుండా ఉం టుందన్న ఉద్దేశంతో జిల్లాలో మోడల్ ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుందని, ఇంకా ఏవైతే పెండింగ్ ఉన్నాయో వాటన్ని టిని కూడా స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు సహాయ స హకారాలు సూచనలతో అవ న్నీ కూడా సంబంధిత అధికా రులు ముఖ్యమంత్రి తో చర్చిం చి జిల్లాలో సాధించుకోవాల్సిన వన్నీ సాధించుకొని రాబోయే కాలంలో ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధి పదంలో మరింత ముం దుకెళ్లి విధంగా కృషి చేస్తామని తెలుపుతూ అందరికీ ముందు గా సంక్రాంతి శుభాకాంక్షలు తె లి యజేశారు. తదుపరి దుబ్బ గూడ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించా రు. సిఈఐఆర్ ద్వారా బాధి తులు పోగొట్టుకున్న 20 మొబై ల్ ఫోన్ లను మంత్రి బాధితు లకు తిరిగి అంద జేశారు. అదే విధంగా జిల్లాలో నూతనంగా అత్యధిక సదు పాయాలతో ఏ ర్పాటు చేయబడిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారం భిం చి సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీ లిం చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కే టాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, రా బోయే రోజుల్లో పేద ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఇంది రా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన రుచికరమైన భోజ నాలను అందుబాటులో ఉం చాలని ఎలాంటి అవకతవక లకు పాల్పడవద్దని సూచించా రు. అనంతరం టీటీడీ సీ లో ఏర్పాటు చేసిన మహిళ సమై ఖ్య సమావేశంలో మాట్లాడు తూ మహిళలను కోటీశ్వరు లుగా తీర్చిదిద్దేందుకే ప్రభు త్వం ఇందిరా మహిళా శక్తి కా ర్యక్రమం చేపట్టిందని అందుకు మహిళా సమైఖ్య సభ్యులు మంచిగా పనిచేసి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని, ఎలాంటి అవకతవకలకు పా ల్పడకుండా బాధ్యతగా పని చేయాలని, వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకొని జిల్లాను ముందు వరసలో ఉం చాలని అన్నారు. ఈ సందర్భం గా1550 మంది మహిళా సమై ఖ్య సభ్యులకు 102 కోట్ల రూపాయల చెక్కును అందజే శారు. ఈ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నోపథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని, మ హిళలు అన్ని రంగాల్లో రాణిం చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపా రు. ఆకాశమే హద్దుగా అవకా శాలను సద్విని యోగం చేసు కొని అంతరిక్షంలోకి వెళ్ళినమ హిళలు కూడా ఉన్నారని గు ర్తుచేశారు. మహిళలను ఎం దుకు కోటీశ్వరులుగా చేయకూ డదు అన్న మంచి ఆలోచన ముఖ్యమంత్రి కి రావడం ఆల క్ష్యంతో ఎన్నో పథకాలను అ మలు చేయడం జరుగుతుం దని, ఇందిరా మహిళా శక్తిపథ కంలో 12 రకాల ఉపాధి అవ కాశాలు ఉన్నాయని మహిళ లు ఈ అవకాశాలు సద్విని యోగం చేసుకొనీ అభివృద్ధి ప థంలో ముందుకు సాగాలని ఆ న్నారు. ఈ కార్యక్రమంలో అధి కారులు, ప్రజాప్రతినిధులు, త దితరులు పాల్గొన్నారు.

# క్షణాల్లో వాలుతాం క్షణికావేశాలు ఆపుతాం

నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజాజ్యోతి )

100 కాల్ తో వెంటనే నిండు ప్రాణాన్ని కాపాడిన ఖానాపూర్ పోలీసులు. కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య ప్రయత్నం కి పాల్పడిన వ్యక్తిని 100 డైల్ కాల్ ద్వారా ఖానాపూర్ బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది %ఎ% సుధీర్ కుమార్ మరియు బీ. సంతోష్ నాయక్ లు కలిసి ఎల్లాపూర్ గ్రామానికి వెళ్లి బక్కన్న కుటుంబం సభ్యులతో విచారించి ఆత్మహత్య ప్రయత్నమును ఆపడం జరిగింది. నిన్న రాత్రి 8:45 గంటల సమయంలో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బక్కన్న అనే వ్యక్తి కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఇంట్లో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తను చనిపోతున్నాను అని తెలియజేసాడు. దాంతో కుటుంబ సభ్యులు వెంటనే 100 డైల్ చేయడం ద్వారా అక్కడ ఉన్న బ్లు కోర్ట్ పోలీస్ సిబ్బంది వెంటనే బక్కన్న కుటుంబంతో మాట్లాడి జరిగిన సంఘటన గురించి తెలుసుకుని అతని ఫోన్ లొకేషన్ ద్వారా అతను ఖానాపూర్ నుండి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెంబి మండలంలోని యాపాల్ గూడా గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో చూపించగా అక్కడే సమీపంలో ఉన్న పెంబి పోలీస్ స్టేషన్ బ్లు కోర్ట్ సిబ్బంది అయినా కే. రాజు మరియు హెూమ్ గార్డ్ జి. రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా అతని సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా దాదాపు 3 గంటల పాటు శ్రమించి వెతికి చివరకు రాత్రి 11:30 నిముషాలకు బక్కన్న కనిపించగా వెంటనే అతనిని అదుపులోకి తీసుకోని ఆత్మహత్య ప్రయత్నం ఆపి, అతనికి ధైర్యపరచి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్క తీసుకవచ్చి అతనికి అతని కుటుంబం కి అప్పగించి వారి కుంటుంబం సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి బక్కన్న ను అతని కుటుంబానికి అప్పగించడం జరిగింది. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఖానాపూర్ మరియు పెంబి పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు.



# గణేష్ మండపం స్థలం ఆక్రమణల మాట పూర్తిగా అవాస్తవం

బెల్లంపల్లి జనవరి 06(ప్రజాజ్యోతి)

స్థానిక బెల్లంపల్లి బస్తీలో గణేష్ మండపం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేశారన్న చర్చ నిరాధారమని సోమవారం కొందరు వ్యక్తులు గణేష్ మండపాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆ బస్తీ మహిళలు తెలిపారు. గణేష్ మండపం స్థలం లో కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఫోటోలు దిగుతున్న విషయం తెలుసుకున్న అక్కడి ప్రజలు కొంత డబ్బు వసూలు చేసి డిసెంబర్ 29 ఆదివారం రోజు ఆ భూమిలో తాత్కాలికంగా ఫైర్వాల్ నిర్మించారు. ఈ



విషయమై కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఇలా చేసి జర్నలిస్టులను కూడా తప్పుదోవ పట్టించారని అన్నారు. బస్తీ వాసులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి'




జన్నారం జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్)

ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అని అన్నారు .

# మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ ఉపాధి నియామకాలు వేగవంతంగా చేయాలి.

నిర్మల్ అర్బన్ జనవరి 06 ( ప్రజా జ్యోతి ) :

నిర్మల్ జిల్లా మెడికల్ కాలేజ్ లో ఉన్న ఔట్సోర్సింగ్ పోస్టుల నియమకాలు వేగవంతంగా జరిగేలా చూడాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



చేశారు. నిరుద్యోగులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, పోతన్న, శివ కుమార్ లు ఉన్నారు.

# ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు నేటి నుంచి బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

## మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 06 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా మాట తప్పడంపై నేటి నుంచి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కముందు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయినా కూడా రైతు భరోసా చేయడంలో విఫలం అవ్వడమే కాకుండా ఇప్పుడు రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు ఇస్తామని మాట తప్పినందుకుగాను రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నేటి నుంచి ఈనెల 10 వరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 7 న మంగళవారం ఉదయం 10 గంటలకు



నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 8న ఆత్మకూర్ మరియు అమరచింత 9న కృష్ణ మరియు మాగనూర్ 10న నర్వ మరియు ఉట్కూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలకు ఆయా మండలంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా గ్రంధాలయాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావ్

నాగర్కర్నూల్, జనవరి 06 ప్రజాజ్యోతిజి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంధాలయాన్న సోమవారం రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక



ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ రెడ్డి చే ప్రమాణస్వీకారం చేయించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా గ్రంథాలయ సంస్థకి దాతలు ముందుకు వచ్చి పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన ఇతర పుస్తకాలను మెటీరియల్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

ప్రజావాణికి 47 దరఖాస్తుల స్వీకరణ

గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే



పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.

గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):
సోమవారం దౌదర్పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి,లేఅవుట్ మ్యాప్,ప్రదేశ వివరాలు,నిర్మాణ పత్రాలు పరిశీలించారు.ఇళ్లను లోపల,బయట,పైకప్పు వరకు పూర్తిగా పరిశీలించి,పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి,సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,ప్రాథమిక వసతులైన నీటి సరఫరా,విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు,



పరిసరాల శుభ్రత,సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గోనుపాడు గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ రామ్ చందర్,ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నాగర్ కర్నూలు,(టౌన్)జనవరి 06 ప్రజా జ్యోతి
ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతులను క్షుణ్ణంగాపరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం లో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 29 వినతులు



వచ్చాయి.అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.అనంతరం అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన వినతులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని అధికారరులను ఆదేశించారు.కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,కలెక్టర్ విభాగాల సూపరిండెంట్లు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలు ఆరోగ్య సమాచారాన్ని సేకరించాలి

## -గిరిజనులకు సికిల్ సెల్ రక్త పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి

## -వైద్యాధికారి బి.నారాయణస్వామి

నాగర్ కర్నూల్, జనవరి 06 ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచారం సేకరణకు ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన రిజిస్టర్లో ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా తమ పరిధిలోని గ్రామాలు గిరిజన తండాల నివాసాల వాసుల పూర్తి ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటికి వెళ్లి సేకరించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.నారాయణస్వామి అన్నారు.సోమవారం లట్టుపల్లి గ్రామంలో కార్యకర్తలకు రిజిస్టర్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఆరోగ్య రిజిస్టర్ లో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను సేకరించి నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామాల్లో,తండాల్లో ప్రతి ఒక్కరు సహకరించి పూర్తిస్థాయి సమాచారం అందించాలని కోరారు.విలేజ్ హెల్త్ రిజిస్టర్లో సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని అంతర్జాలంలో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా



గిరిజనులందరికి సికిల్ సెల్ రక్త పరీక్షలు నిర్వహించాలని రక్తపరీక్ష చేయించుకున్న వారికి రిజల్ట్ తెలియజేస్తూ ప్రత్యేకమైన కార్డును



ప్రభుత్వం అందిస్తుందని, తండాలలో సికిల్ సెల్ రక్త పరీక్షలకు గిరిజనులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. ప్రసన్న,డాక్టర్ మేఘనా రెడ్డి పర్యవేక్షకులు బాలమణి,శశికళ, ఆరోగ్య కార్యకర్తలు జి. నాగేష్,అబ్దుల్ సలీం.టి. యాదగిరి,బుజ్జమ్మ,హెలెన్,జకియ బేగం,వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా ప్రజావాణికి 35 ఫిర్యాదులు

### ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:
నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు



సూచించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర,ఏవో జయసుధ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుదాం

## ఎకరాకు 15 వేల రైతు భరోసా ఇవ్వాలంటూ తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నిరసన దీక్ష

## -కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పత్రాలు దహనం

జడ్చర్ల : జనవరి 6 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు 15 వేల



రూపాయల రైతు భరోసా డబ్బులు ఇవ్వాలంటూ జడ్చర్ల మున్సిపాలిటీ లోని తాసిల్దార్ కార్యాలయం ముందు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. రైతులకు 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను తుంగల తొత్తు కోతలు విధిస్తూ 12,000 భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండడాన్ని నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీ నిరసన దీక్షకు పిలుపుమేరకు జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రచురించి ప్రజలకు పంచిన 6 గ్యారంటీల పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత పి ఎస్ సి ఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా రైతులకు ప్రతి ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక నేటి వరకు కూడా ఒక్క ఎకరాకు కూడా రైతు భరోసా ఇవ్వకపోగా కోతలు విధిస్తూ రైతుబంధు భరోసా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఒక మాట మంత్రులు ఒక మాట చెబుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం జాసంగి రెండు పంటలకు ఎలాంటి కోతలు లేకుండా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుబరస అందించే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి మహేష్ లత దేవా నందకిషోర్ గౌడ్ నాయకులు పిట్టల మురళి ఇర్ఫాన్ కరాటే శ్రీను మతిన్ సయ్యద్ మహమ్మద్ ఇంతియాజ్ శ్రీకాంత్ వీరేష్ శ్రీశైలం యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్,దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన ఏం.రాఘవేందర్ తండ్రి కృష్ణయ్య అనే వ్యక్తి అక్రమంగా తన ఇంట్లో పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్



ఫోర్స్ మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి 30 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి. ఆనంద్ పంచనామా అనంతరం ఎం రాఘవేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు.అదేవిధంగా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జనాపూర్ గ్రామానికి చెందిన బిట్లపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్,దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ పంచనామా అనంతరం బి.శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

జడ్చర్ల జనవరి 6 (ప్రజా జ్యోతి)
నియోజకవర్గ మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కంచనపల్లి పవన్ కొప్పుల లక్ష్మిదేవికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన 60 వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత లబ్ధిదారులకు అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల వైద్యానికి ఎంతో భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కె సైదులు కే బంగారి ధ్యాపశు కుమార్ అయ్యన్న రామచంద్రారెడ్డి బూజురు అంతిరెడ్డి కాల్వ శ్రీనివాస్ సాయిలు గోపాల్ బంగారి చంద్రయ్య గంగులి శంకరయ్య లింగం గౌడ్ శ్రీకాంత్ మహేష్ కృష్ణ మల్లేష్ తదితరులు ఉన్నారు.



# ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంఈఓ లతో మధ్యాహ్న భోజన పథకంపై సమీక్ష

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:
నారాయణపేట జిల్లాలో ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి పిల్లలకు పెట్టేలా చర్యలు




తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంఈఓ లతో మధ్యాహ్న భోజన పథకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవోలు మధ్యాహ్న భోజనాన్ని ఎలా తనిఖీ చేస్తున్నారని ప్రశ్నించారు. పాత స్టాక్ మార్చి కొత్త స్టాక్ ఏర్పాటు చేశామని ఎంఈవోలు కలెక్టర్కు తెలిపారు.వంద శాతం బియ్యం మార్చినట్లు రిపోర్ట్ ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. బియ్యం సంచులను ఎత్తు ప్రదేశంలో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఏజెన్సీలు సిలిండర్లపై వండుతున్నారా లేదా అని అడిగారు. ఏజెన్సీ వారికి కిట్స్ క్యాప్స్ గ్లోవ్స్ మాస్కులు పెట్టుకోవాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా ఎలా ఉందని మిషన్ భగీరథ నీళ్లు వాడుతున్నారా లేదా అడిగారు. తాగునీటి వసతిలేని పాఠశాలలకు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సన్ఫ్లవర్ నూనె వాడాలన్నారు. అలా వాడని పాఠశాలలకు హెడ్మాస్టర్లకు మెమోలు ఇవ్వాలన్నారు. పదవ తరగతి పై సమీక్షిస్తూ ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ డాటా పై సమీక్షించారు. సిలబస్ అయిపోయిందా లేదా అని అడిగారు. ఎక్స్ట్రా అవర్స్ లో రివిజన్ చేస్తున్నామని ఎంఈఓ లు కలెక్టర్కు తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ పై యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. కొత్త టీచర్లకు శిక్షణ



ఇవ్వాలన్నారు. హ్యాండ్ వాష్ శానిటేషన్ పై ఆరా తీశారు. హైజిన్ క్యాంపెయిన్ నిర్వహించాలని తాజా కూరగాయలు రోజు ఖరీదు చేయాలన్నారు.కోడిగుడ్లు పెద్దగా ఉండేలా చూడాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అన్ని స్కూల్లో ఉండాలని కమిటీ లేని స్కూల్లో చార్జి మెమో ఇవ్వాలని ఆదేశించారు. టేస్ట్ రిజిస్టర్ పెట్టాలని కంప్లైంట్ బాక్స్ స్టాక్ రిజిస్టర్ పెట్టాలన్నారు.కిచెన్ షెడ్ పై సమీక్షించి ఎంఈఓలకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఈవో గోవిందరాజులు, ఎంఈఓ లు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో రైతు భరోసా పై బిఆర్ఎస్ నిరసనలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:
రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎకరాకు ఏడాదికి రూ.15 వేల నుంచి రూ.12 వేలకు తగ్గించి తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ సోమవారం



రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా కొత్తపల్లి మండలంలో రైతురణం నిరసన ర్యాలీ నిర్వహించారు.మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15 వేలు అందజేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని, దానికి బదులు రూ.12 వేలకు తగ్గించారని మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆరోపించారు.. ఇలాంటి మోసాన్ని రైతులు సహించబోరని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసం అబద్ధాలు, చెప్పడంలో మరోసారి రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**టేకుమట్ల జనవరి 06 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు పైడిపల్లి స్వామి,రమేష్ గౌడ్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రోజున దశదినకర్మ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి వైనాల రవీందర్, అధ్యక్షుడు మాదం కొమురయ్య, మండల ప్రధానకార్యదర్శి బండి రవీందర్.గౌడసంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్,నాంపల్లి వీరేశం,బొల్లి కొండ రాజయ్య,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,మండల యూత్ నాయకులు బొల్లపెల్లి శ్రీకాంత్,పల్లేర్ల తిరుపతి, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మంగపేట,జనవరి 06(ప్రజా జ్యోతి ):** పిఆర్టియు టిఎస్ మంగపేట మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్టీయూ టీఎస్ 2025 క్యాలెండర్ను మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మేనక మాట్లాడుతూ పిఆర్టియు టి ఎస్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తూ ఎన్నో సదుపాయాల్ని ఉపాధ్యాయులకు కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో పిఆర్టియుటీఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షులు చందా భద్రయ్య, రాష్ట్ర బాధ్యులు కాసర్ల రమేష్, పొదెం కేశవరావు, అర్క నర్సింగరావు, మాతంగి మధు, జిల్లా బాధ్యులు పెత్రం సుధాకర్ రావు, వేణుమాధవ్ రెడ్డి, మండల బాధ్యులు చేరాల రాజేశ్వరరావు మాధురి దేవి, క్రాంతి సీనియర్ కార్యకర్తలు చింతా లక్ష్మీనారాయణ, నాగేందర్, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, అనంతరావు, రాజు, ప్రవీణ, సునీత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మండల రేషన్ డీలర్ల పరామర్శ



**టేకుమట్ల జనవరి 06 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పైడిపల్లి స్వామి,రమేష్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, సోమవారం రోజున జరిగిన దశదినకర్మ లో టేకుమట్ల మండల రేషన్ డీలర్లు హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ,శేషాద్రి, మలహల్రావు,రవి, ఓదెలు, యుగేందర్రావు,నేరెళ్ల రామకృష్ణ,తదితరులుపాల్గొన్నారు.

## నేడు మండలంలో దండోరా యాత్ర ప్రారంభం



**భూపాలపల్లి బ్యూరో జనవరి 6 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నేడు జరగబోయే రథ యాత్రలు విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుండి అంబేద్కర్ వరకు యాత్రను మొదలుపెట్టారు. మంద కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను చేయకుండా జాప్యం చేస్తున్నారని ఇప్పటికైనా కమిషన్ వేసి కాలయాపన చేయకుండా వర్గీకరణ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. నేడు మహదేవపూర్ లో జరిగే కళాకారుల రథయాత్రకు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లింగాల సమ్మయ్య, తుడిచర్ల దుర్గయ్య, ఆత్మూరు సారయ్య, కొలుగూరి రాజయ్య, మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు షటిల్ బ్యాట్మింటన్ కిట్టు అందజేసిన మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు

**టేకుమట్ల జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండలంలోని యువకులకు సెటిల్ బ్యాడ్మింటన్ కిట్టు విరాళం అందజేసిన మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు అనంతరం వారు మాట్లాడుతూ యువత ముఖ్యంగా క్రీడలు ఆడడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా అవుతారని స్నేహపూర్వకంగా ఉంటారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, నిమ్మల స్వామి, మారపల్లి రాయకొమురు, రెడ్డి రాజుల రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్,సాస్కి ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





**- పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్,సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సభర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్,సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ కు దేవాలయ వేదపండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఆలయ మండపంలో పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్, ఇంటర్ప్రెటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి,రామప్ప హరిత కాటేజీలను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ మాట్లాడుతూ.. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు,ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారని,టైంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏవిధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో ఎప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు.అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. తొందరగా కళ్యాణ మండపం పనులు పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు.వచ్చిన పర్యాటకులకు ఇక్కడ ఒక ఖాళీ ప్లేస్ ఉన్నదని భావం రాకుండా తొందరగా ఆ కళ్యాణ మండపాన్ని పునరుద్ధరించాలని ఏఎస్ఐ అధికారులను సూ చించారు.టెంపుల్ పరిసరాలలో ల్యాండ్ గురించి టూరిజంకు ఏ విధమైన లాండ్స్ ఇచ్చారు.ఎన్ని ఎకరాలు ఇచ్చారు.ఏ విధమైన డెవలప్మెంట్ చేయబోతున్నారు అనే వాటి గురించి కలెక్టర్తో చర్చించారు. ఈ సందర్భంగా రామప్ప దేవాల యంకు వచ్చిన పర్యాటకులను స్మితా సభర్వాల్ అడిగి మీరు దే నికి వచ్చారు.వచ్చి ఏం నేర్చుకున్నారు.ఇక్కడ ఎంతసేపు ఉంటున్నారు. ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్తారు.ఇక్కడ ఇంకా ఏమైన వసతులు అవసరం ఉన్నాయని పర్యాటకులనుఅడిగి తెలుసుకున్నారు. తద్వారా పర్యాటకుల ఆలోచన మేరకు ఏవి ధంగా ఇక్కడ పర్యాటకులకు ఏర్పాట్లు,సౌకర్యాలు చేయాలో టూరి జం ఎండి, కలెక్టర్ సూచనలు చేశారు.అక్కడి నుండి రా మప్ప టెంపుల్ కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళ్తున్న క్ర మంలో ఉన్న రోడ్లను వెడల్పు చేయాలని సంబంధిత అధికా రులను సూచించారు. రామప్ప విశిష్టతను హెరిటేజ్ ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు,సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండికి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్య నారాయణమూర్తి,క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్,డాక్టర్ రోహిణి పాండే,అసిస్టెంట్ సూపరిండింగ్ ఆర్కియాలజిస్ట్,ఎం.నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి,డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ,రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లునాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్,అసిస్టెంట్ డైరెక్టర్ ,ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డిఈ ధనరాజ్, పర్యాటకశాఖ తరపున డాక్టర్ కుసు మ సూర్యకిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవె న్యూ,పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం,ఎమ్మెల్యేచిత్రపటాలకు క్షీరాభిషేకం



**రాయపర్తి ,జనవరి 6 ,ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశ్విని ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటనికి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పాలాభిషేకం గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ.ఆర్.ఎస్ పదేళ్ల విధ్వంసం పాలన నుండి రాష్ట్ర వికాసం వైపు పయనిస్తుంది. అని కాంగ్రెస్ అధ్యక్షులు రమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ, దారిద్య రేఖకు దిగివనున్న కుటుంబాలను గుర్తిస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ నెలనా కొత్త తెల్ల రేషన్ కార్డ్ లు,మరియు అన్నదాతలో ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా భూమిని సాగు చేసే ప్రతి రైతన్నకు ఎకరాకు రూ,, వేల రైతు భరోసా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,మరియు నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి,ప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యతని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని అన్నారు,

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మండల పార్టీ నాయకులు.**

**రాయపర్తి, జనవరి 6 ,ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి నిరసనగా జాతీయ రహదారి పైన సోమవారం భారీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంరాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలోరైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, ఎన్నికల ముందు రైతు భరోసా 15000 /-రూపాయలు ఇస్తా అని చెప్పి ఇప్పుడు 12000/- రూపాయలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం రైతులను మోసం చేసిన సందర్భంగా, రైతాంగానికి సంఘీ భావంగా రాయపర్తి మండల కేంద్రంలోని ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారి పైన మహాధర్నా చేపట్టిన బి.అర్.ఏస్. మండల శ్రేణులు.రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మండల పార్టీ సహాయ కార్యదర్శి థౌడిశెట్టి రామారావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కోలన్ పల్లి సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మాజీ సర్పంచ్ లు కొదటి దయాకర్, భద్రు నాయక్, సుధాకర్ రెడ్డి, జగన్, దేదావత్ వెంకన్న, మండల పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, కంది ప్రభాకర్, భాషబోయిన సుధాకర్.

# కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలి

**చౌదర్పల్లి సతీష్ డిమాండ్**



**లింగాల ఘనపురం, జనవరి,06 (ప్రజాజ్యోతి):** దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్పల్లి సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం , ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్నారని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సకలజనుల సర్వే పేరుతో రాష్ట్ర ప్రజలని వివరాలు సేకరించి సర్వే వివరాలను బహిర్గతం చేయలేదు అని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు అందడం లేదు అని రాష్ట్ర ఖజానాలో లేని నిధులకు గారడీ మాటలతో నెరవేర్చాలని దొంగ హామీలతో అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకున్నారు అని, వరంగల్ లో రాహుల్ గాంధీ తో రైతు డిక్లరేషన్ ప్రకటించారు, హైదారాబాద్ లో ప్రియాంక గాంధీ తో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు అని వాటిని అమలు చేయాలని, ఎన్నికల్లో భాగంగా తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి గౌడ సంఘం నాయకుల పరామర్శ



టేకుమట్ల జనవరి 06 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన గౌడసంఘం నాయకులు పైడిపల్లి స్వామి,రమేష్ గౌడుల తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, సోమవారం రోజున దశదినకర్మ కి టేకుమట్ల గౌడసంఘం మండల గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్, భూపాలపల్లి జిల్లా కౌండిన్య పరపతి సంఘం జిల్లా నాయకుడు గాదర్ల అశోక్ గౌడ్,గౌడ సంఘంనాయకులతో కలిసిహాజరై మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపంవ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘంనాయకులు బొంగొని సురేష్ గౌడ్, పైడిపల్లి కిరణ్ గౌడ్, తదితరులుపాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి



**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు.ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు.ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి,సిపిఓ ప్రకాష్,డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని,డిఎం డిసిఎస్ఓ రాంపతి,డిసిఓ సర్దార్ సింగ్,ఎల్డీఎం జయ ప్రకాష్,డిడబ్ల్యుఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వర రావుఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా బాల్యమిత్రులు

**50వేల ఆర్థిక సహాయం అందజేత.**



**రాయపర్తి ,జనవరి 6, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్ర రాజి రెడ్డి ఇటీవల మరణించగా సోమవారం రాజి రెడ్డి బాల్య మిత్రులు కొండూరు ఏస్ ఎస్ సి.1998-99 బ్యాచ్ సోమవారంరాజిరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం కు హాజరై వారి కుటుంబానికి 50,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన బాల్యమిత్రులు పూసమధు, అడ్లూరిప్రవీణ్, నిమ్మలకుమార్, రాయిని సంతోష, పులిఅంజయ్య, కర్ర ప్రవీణ్ రెడ్డి,యాకయ్య,కొమ్మురాజు, ఉబ్బనినర్సింగం, కర్ణాకర్, పంతంగి యాకయ్య, పూసప్రభాకర్ కురుపొద్దీన్ , గజవెల్లి వేణు, గుంటుక పెద్ద యాకయ్య, నాగరాణి, వెంకటేశ్వర్లు పూస క్రిష్ణ, స్వరూప, విజయ, నజీర్ పాషా, చిదురాల సంధ్య ,శేఖర్,మచ్చ రేణుక,కొమ్ము యాకయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

### ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చు

### చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలి : జిల్లా లో 1506236 మంది ఓటర్లు

### నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ లో భాగంగా



సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించి నప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకు రాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు,



అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించు కోవచ్చని ఆమె తెలిపారు.ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు నమోదు చేయాలని, చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరితో సరిపోల్చి చూసారు. కాగా నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్ష ల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు,25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు, ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ తో పాటు, అన్ని శాఖల





అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దిష్టి సారించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.
అనంతరం వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో 3 శాతం అనాధలకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా ప్రాంగణం, మహిళా క్యాంటీన్ ఏర్పాటు, వైద్య, ఆరోగ్యశాఖ, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్వో అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం 87 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.

## మహిళా ప్రాంగణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ పట్టణంలోని మహిళా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం పనితీరును పరిశీలించారు. మహిళ కేంద్రం నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ కోర్సులలో



శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజల జీవనోపాదులకు అవకాశాలు మెరుగు పడతాయన్నారు. నర్సింగ్ కళాశాల, స్టడీ సెంటర్, వృత్తి నైపుణ్య కోర్సుల నిర్వహణ వంటి భవిష్యత్త లో ప్రజలకు ఉపయోగపడే కోర్సుల పట్ల దృష్టి సారించాలని సూచించారు. కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ అనిత, జిల్లా సంక్షేమ అధికారి, కార్యాలయ సిబ్బంది నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు



**తుంగతుర్తి,జనవరి 6, ( ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు బోనగిరి లక్ష్మీనారాయణ (41) సోమవారం ఉదయం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృత చెందాడు. ఈయన వెంపటి గ్రామంలో గ్రామీణ వైద్యుడుగా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వైద్యుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఆయన మృతి కుటుంబానికి తీవ్ర లోటు అని తెలియజేస్తూ.. లక్ష్మీనారాయణ మృతి పట్ల పలువురు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీనారాయణ మృతితో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలి

**తుంగతుర్తి, జనవరి 6, (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని, ఎకరాకు రూ.15 వేలు చెల్లించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశం మేరకు సోమవారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం ముగిసి యాసంగి కాలం వచ్చినా ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా చెల్లించలేదని పేర్కొన్నా రు. ఇప్పటికైనా ప్రభు త్వం రైతులకు ఎకరాకు రూ.15వేలు రైతు భరో సా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,తునికి సాయిలు గౌడ్, గాజుల యాదగిరి, మాజీ సర్పంచ్ ఈరోజీ,గుగులోతు ఈరోజీ,పాండు నాయక్, బద్రు నాయక్,సైదమ్మ, విజయ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

### తుంగతుర్తి పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ రవి

**తుంగతుర్తి, జనవరి 6, (ప్రజా జ్యోతి):**
వార్షిక తనిఖీల్లో భాగంగా తుంగతుర్తి మండల పోలీస్ స్టేషన్ ను సోమవారం డీఎస్పీ జి.రవి తనిఖీ చేశారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్





శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్ డీఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణలో డీఎస్పీ చేతుల మీదుగా ఒక మొక్కని నాటారు. స్టేషన్ సిబ్బంది ఏర్పటు చేసిన డ్రిల్ ను స్వయంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణను, పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై ఆరా తీశారు.రిసెప్షన్, సాంకేతిక నిపుణుల పనితీరు, ఉమెన్ హెల్ప్ డెస్క్, సిబ్బంది వేచి ఉండు గది, స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించారు. తదుపరి స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. స్టేషన్ లో ఇప్పటివరకు నమోదైన సైబర్ క్రైమ్ బాధితుల వివరాలు, సిఈఐఆర్ ద్వారా తిరిగి అందించడం మొబైల్ ఫోన్ల వివరాలు,డ్రంక్ అండ్ డ్రైవ్, రికార్డుల నిర్వహణ, డయల్ హండ్రెడ్, తదితరాలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... ప్రతిరోజు గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో బీట్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సిబ్బందిని కేటాయించి వాటిని అరికట్టాలని సూచించారు. ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఆసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకొని ఉండాలని సూచించారు. సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు ఎలాంటి నేరాలు జరగకుండా, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, హెడ్ హెడ్ కానిస్టేబుల్స్ సుధాకర్, వెంకయ్య, మల్లికార్జున్, కానిస్టేబుల్స్ సతీష్, సైదులు, ప్రవీణ్, విజయలక్ష్మి, త్రివేణి, రవికుమార్, సాయి కిరణ్, రమేష్, ప్రసాద్, రవి, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సెంటర్ కి శంకుస్థాపన

**గరిడేపల్లి,జనవరి 06(ప్రజా జ్యోతి):**
నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో మంజూరు అయిన యోగా సెంటర్ ని మాజీ ఎంపీపీ, టీపీసీసీ



ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం ఆశా రమేష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక భగవద్గీతలోని సారాంశ ఆధారంగా ఆధ్యాత్మిక సాధనను సాధించడానికి పురాతన మార్గమని అన్నారు. అందరూ ప్రతీ రోజు యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. వ్యాధులను నయం చేసుకోవడానికి మందులతో కాకుండా యోగా చేయటం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం ఆశా రమేష్,గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు,భద్రయ్య,బత్తిని రాంబాబు,గోపయ్య,హుస్సేన్, వెంకన్న,ప్రభాకరు,గురు స్వామి,రెడ్డిపల్లి సైదులు, కొమ్రరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, జనవరి 6, (ప్రజా జ్యోతి)**
అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని



అన్నారం గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే మందుల సామెల్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషక ఆహారం అందజేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో తుంగతుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,రాష్ట్ర నాయకులు సామ అభిషేక్ రెడ్డి, సుంకరి జనార్ధన్, రేగటి రవి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్, సిడిపిఓ శ్రీజ, పంచాయతీరాజ్ డి ఈ లింగా నాయక్, గ్రామ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనుఖ్, నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను, కొమ్ము జోహార్, కొండరాజు,సృజన్ కుమార్, గుండగాని మహేందర్,మంగళపల్లి నాగరాజు,అంగన్వాడి టీచర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బారాబర్ మోసమే.. రైతు భరోసాపై మాట తప్పిన కాంగ్రెస్

### చెప్పింది 15 వేలు ఇస్తామంటున్నది 12 వేలు

### ఏడాది కాలయాపన వానకాలం భరోసా కూడా ఎగవేత

### తమదే గ్యారెంటీ అని చెప్పుకొన్న ఖర్గే, రాహుల్, ప్రియాంక

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్

**గరిడేపల్లి,జనవరి 06(ప్రజా జ్యోతి):**
బారాబర్ మోసమేనని రైతు భరోసాపై మాట కాంగ్రెస్ తపిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్





అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు.ధర్నా నిర్వహించటంతో అర్ధ గంట సేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేస్తుండగా ఎస్ఐ నరేష్ అడ్డుకోవటం జరిగింది.ఈ సందర్బంగా మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్, మ్యానిఫెస్టో సాక్షిగా కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీని తుంగలో తొక్కి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ధోకా ఇచ్చిందన్నారు.రైతు భరోసాలో కోత పెట్టి రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు సీజన్‌కు రూ.7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీ, మల్లికార్జున ఖర్గే ఇప్పుడు మాటతప్పారని,ఎకరానికి రూ.15 వేలు కాదు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం దౌర్భాగ్యం అన్నారు.ఇప్పటికే వానకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులకు రూ.11వేల కోట్లను ఎగ్గొట్టి ఇప్పుడు యాసంగిలో కోతలు, షరతులతో పంపిణీకి సిద్ధమవుతున్నదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇబ్బడి ముబ్బడిగా అలవికాని హామీలిచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన: ఎస్ఐ చలికంటి నరేష్

**గరిడేపల్లి,జనవరి 06(ప్రజా జ్యోతి):**
ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ మండల కేంద్రంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలు, గంజాయి,డ్రగ్స్ మత్తు మందులు,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు, గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు.సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దనీ,బ్యాంక్ ఖాతా, %ఆుబీ% కార్డ్ వివరాలు,%ూ% వివరాలు ఇతరులకు తెలపవద్దని,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని, వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను %ణూ% లుగా పెట్టుకోవద్దని యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని





నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక,పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ యల్లయ్య,గోపయ్య, గురులింగం, క్రిష్ణ,నాగార్జున,మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాలేశ్వర్ ప్రాథమిక పాఠశాల క్యాలేండర్‌ను ఆవిష్కరించిన సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు




ప్రజాజ్యోతి,నిజామాబాద్‌ప్రతినిధి: నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల యొక్క క్యాలేండర్ ను ఈ రోజు పాఠశాల్లో ఆవిష్కరణ చేయడం జరిగింది..ఈ సందర్భంగా చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లాడుతు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నాళేశ్వర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్న ప్రదానోపాధ్యయుడు శ్రీ పాద్ గారికి ప్రత్యేక అబినందనలు తెలుపుతూ,పిల్లలకు విద్యలోనే కాకుండా, క్రిడా రంగంలో కుడా జిల్లా స్థాయి తీసుకురావడంలో గాని,ఎంతగానో కృషి చేస్తున్నా ఉపాధ్యాయ బృందానికి కుడా ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు ఎల్లవెళల మా సహాయ సహకారలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీపాద్,పాఠశాల చైర్మన్ లక్ష్మి సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ ద్యాగ సరిన్,గ్రామాబివృద్ధి కమిటి సభ్యులు లక్ష్మణ్, రాజేందర్,రాజు, ఆక్లేష్,యువజన నాయకులు చిన్నదోడ్డి ప్రవిణ్, శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బఫర్ జోన్‌లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

* మా భూమిలో అక్రమ ఇంటి నిర్మాణం చేయడం సరికాదు



ప్రజాజ్యోతి,నిజామాబాద్ ప్రతినిధి: బఫర్ జొన్ లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా భూమి మాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను గుర్తుల సత్యగంగు కోరుతున్నమన్నారు. సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్, డిపిఓ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వేల్పూర్ మండలం రామన్నపేట్‌లో గ్రామంలో 44, 46 సర్వే నంబర్లలో 6 గంటల భూమి కలదని ఆ పక్కనే బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్ లో 40 బి/1, 40బి/2, 40బి/2/2, 41 గల సర్వే నెంబర్ వ్యవసాయ భూమి బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్ లో వ్యవసాయ భూమిని నాలాగా మార్చి ఒపెన్ ప్లాట్లు పెట్టి అమ్ముతున్నారన్నారు. ఈ సర్వే నెంబర్ ప్రక్కన మా 44 సర్వే నెంబర్ భూమిలో అక్రమంగా ప్రవేశించి కొంత భాగములో నిర్మాణము చేపట్టారన్నారు. మా మామ గుర్తుల రాజారాం పేరుపై పహణి కలదని, కొత్త పట్టా పాస్ బుక్ లో ఇంక నమోదు కాలేదని వెంటనే నమోదు చేసి, మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. మా భూమిలో నిర్మాణం చేస్తున్న వారి కి పర్మిషన్ ఇవ్వవద్దని పంచాయతీ సెక్రటరికి దరఖాస్తు పెట్టుకున్నామని, అయినప్పటికీ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. పంచాయతీ సెక్రటరిని అడుగగా మేము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెబుతున్నారని, పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని కోరారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 05 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 122 ఫిర్యాదులు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 05 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి





* ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి
* వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి..
* జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, జనవరి 6(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. సోమవారం (96) దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్లు వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి కాలంలోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి లో త్రాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలన్నారు. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవినీతిని వెలికి తీస్తే జర్నలిస్ట్‌ను హత్య చేస్తారా?

-మాజీ కల్చరల్ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్ ఆవేదన



భీమ్ గల్ జనవరి 6 ప్రజాజ్యోతి చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన ఎన్డీటీవీ రిపోర్టర్, పరిశోధక జర్నలిస్ట్, యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు ముకేశ్ చంద్రకర్ జర్నలిస్ట్ గా తమ బాధ్యతల్ని నిర్వర్తిస్తూ అవినీతిని వెలికి తీసినందుకు సంబంధిత కాంట్రాక్టర్ దారుణ హత్య చేయడం అమానవీయ చర్యగా పేర్కొనాలని మాజీ కల్చరల్ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్ సోమవారం మీడియా సమావేశంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంకణాల మాట్లాడుతూ... చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బస్తర్ ప్రాంతంలోని గంగలూరు-హిరోలి రోడ్డు ప్రాజెక్టులో జరిగిన అవినీతిని జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ బయటపెట్టారు. ప్రాజెక్టు టెండర్ విలువ ప్రారంభంలో 50 కోట్లు కాగా, ప్రాజెక్టు డిజైన్ లో ఎలాంటి మార్పులు లేకుండా ప్రాజెక్ట్ వ్యయాన్ని 120 కోట్లకు పెంచినట్లు జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ప్రజల దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. తర్వాత ముఖేష్ హత్యకు గురి అయినట్లు తెలుస్తోంది. మృతదేహం బాగా ఉబ్బిపోయిన స్థితిలో చట్టన్ పర లోని కాంట్రాక్టర్ సురేష్ కు చెందిన ఇంటి ప్రాంగణంలో కనిపించడం అత్యంత హేయమైనది. ఇలాంటి దుర్ఘటనల వలన జర్నలిస్ట్ లు భయభ్రాంతులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తద్వారా అభద్రత భావానికి లోనవుతారని కంకణాల రాజేశ్వర్ వాపోయారు.

## నిరుపేద అన్నార్తులకు దుప్పట్ల పంపిణీ



భీమ్‌గల్ జనవరి 6 ప్రజాజ్యోతి భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి నిరుపేద అన్నార్తులకు మానవసేవయే మాధవసేవ అన్న నినాదంతో రోడ్ల ప్రక్కన, బస్సు షెల్టర్ మున్నగు స్థలాలలో ఉంటున్న కడు నిరుపేదలకు చలి భారి నుండి రక్షణార్థంగా ఉంటుందని రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సత్ కార్యంలో ముఖీద్, సయ్యద్ అత్తారుద్దీన్, తొగిటి నవీన్( రిపోర్టర్లు), అబ్దుల్ రహమాన్ (న్యాయవాది), సుమేర్, సల్మాన్, అబ్దుల్లా, అవేజ్,సుర్జిల్, ముజీబ్, ఇమ్రాన్, అశోక్ తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే, చిత్రపటాలకు క్షీరాభిషేకం



రెంజల్, జనవరి 06(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రధాన చౌరస్తాలో సోమవారం రోజున మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో సీఎం మరియు ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం జరిగినటువంటి కేబినెట్ సమావేశంలో రైతులకు 12 వేల రైతు భరోసా మరియు ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంకుగాను 12 వేల రూపాయలు ఇవ్వాలని ప్రస్తావించిన శుభ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ ఎరుగని రీతిలో ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం పని చేస్తుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను కచ్చితంగా నెరవేర్చి తీరుతుందని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిదోద్దిన్,మండల నాయకులు సాయి రెడ్డి, సాయి బాబ గౌడ్,వెంకట్, రాజు, కార్తీక్ యాదవ్, కిరణ్, పోశెట్టి,శంశోద్దిన్, అనిల్, సాయిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాస్టర్ అథ్లెటిక్‌లో కాంస్య పతకం



రామారెడ్డి జనవరి 6 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన రేకుల నరేందర్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఇటీవల జరిగిన11వ తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ - 2025. 200 మీటర్ల పరుగు పందెం లో లో కాంస్య పతకం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యాజమాన్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## 1.52 కోట్ల విలువైన ఎండు గంజాయి కాల్చివేత

భీంగల్ , జనవరి 6 ప్రజాజ్యోతి: నిజామాబాదు అబ్కారి శాఖ పరిధిలోని వివిధ మండలాల్లో పట్టుకున్న 1.52 కోట్ల విలువైన ఎండు గంజాయి తో పాటు 3.6 లక్షల విలువైన ఆల్ఫాజోలం కాల్చి వేసినట్టు అబ్కారి శాఖ సీఐ వేణు మాధవ్ రావ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని వివిధ మండలాల్లో పట్టుబడిన ఎండు గంజాయి, ఆల్ఫాజోలం లను డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యుడు కే. మల్లారెడ్డి ఆధ్వర్యంలో జక్రాన్ పల్లి మండలం మెడికేర్ సర్వీస్ ఫ్యాక్టరీ లో అబ్కారి శాఖ అధికారుల సమక్షంలో కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. బోధన్ స్టేషన్ పరిధిలో 520 కిలోలు , భీంగల్ స్టేషన్ పరిధిలో 3.67 కిలోలు, మోర్తాడ్ స్టేషన్ పరిధిలో 2.1 కిలోలు, ఆర్మూర్ స్టేషన్ పరిధిలో రెండు కిలోలు, నిజామాబాదు స్టేషన్ పరిధిలో 3.6 కిలోల ఆల్ఫా జోలం వివిధ కేసుల్లో లభ్యం అయినట్టు సీఐ పేర్కొన్నారు. లభ్యం అయిన వీటిని ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు కాల్చి వేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ టీం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



భీంగల్, జనవరి 6 ప్రజాజ్యోతి: మండలంలోని గోన్ గొప్పుల గ్రామంలో సోమవారం పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ చొరవ తో మంజూరైన ఆర్థిక సహాయం ద్వారా వైద్యం అందుతుందన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న వారు ఈ సందర్భంగా ముత్యాల సునిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్, నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సేపూర్ చరణ్ గౌడ్, వంజరి శంకర్, సేపూర్ ప్రవీణ్ గౌడ్, భోజరెడ్డి, బొర్రన్న, రమేష్, భూమేష్, నర్సింగ్, బండారి రాజు, రాజశేఖర్, సాయిలు, జంగిటి చిన్న రాజన్న, వంజరి హనుమంతు ఉన్నారు.

## వారాంతపు సంతలో చేతివాటం



భీమ్ గల్ జనవరి 6 ప్రజాజ్యోతి భీమ్ గల్ పట్టణం లో ప్రతీ సోమవారం జరిగే వారాంతపు సంతలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కూరగాయలు కొనుగోలుచేసేందుకు వచ్చిన వారి నుంచి విలువైన సెల్ ఫోన్ల తో పాటు పర్సులు కొట్టేస్తున్నారు.తాజా గా సోమవారం జరిగిన సంతలో రెండు దొంగతనాలు జరిగాయి.భీమ్ గల్ ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం కుప్కల్ గ్రామానికి చెందిన బాబానగర్ నర్సు కూరగాయలు కొనుగోలు చేస్తుండగా బ్యాగ్ లో నుండి రూ 20000 కొట్టేసారు. పల్లికొండ గ్రామానికి చెందిన గంధం సుప్రియ స్థానిక సిల్వర్ మర్చంట్ లో బంగారం కొనుగోలు చేసి బ్యాగ్ లో ఉంచింది. బ్యాగ్ ను పక్కన పెట్టి కూరగాయలు కొంటుండగా బ్యాగ్ తో సహ బంగారు, బ్యాగ్ లో ఉన్న కొంత నగదును దొంగిలించారు. విషయం గమనించిన ఇరువురు బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో 6,90,317 ఓటర్లు:కలెక్టర్



కామారెడ్డి బ్యూరో, జనవరి 6(ప్రజాజ్యోతి): ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం ఫైనల్ ఎలక్టోరోల్ ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 6,90,317 ఓటర్లు కాగా, ఇందులో 3,33,070 మంది పురుషులు, 3,57,215 మంది స్త్రీలు, 32 మంది ఇతరులు. నియోజక వర్గాల వారీగా వివరిస్తే జుక్కల్ (ఎస్సీ) నియోజకవర్గంలో 2,06402 ( 101076 పురుషులు, 105316 స్త్రీలు), ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 2,25,858 ( 108075 పురుషులు, 117781 స్త్రీలు), కామారెడ్డి నియోజక వర్గంలో 2,58,057 (123919 పురుషులు, 1,34,118 స్త్రీలు) ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 600 మంది సర్వీస్ ఎలక్టర్స్ ఉన్నారని వివరించారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



భీంగల్ జనవరి 6 ప్రజాజ్యోతి: రొడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రొడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై మహేష్ సూచించారు. సోమవారం భీంగల్ లోని ప్రధాన కూడళ్ళలో రొడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రొడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రొడ్డు నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్సై అబ్దుల్ సత్తార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాలను ధ్వంసం,రూ.7.98కోట్ల విలువ

*జిల్లా ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావు



కామారెడ్డి బ్యూరో, జనవరి 6 (ప్రజా జ్యోతి): ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన రూ.7.98కోట్ల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలను ధ్వంసం చేసినట్టు జిల్లా ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావు తెలిపారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ లో గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ కెమికల్ ఫ్యాక్టరీలో సోమవారం 1285.25 కేజీల ఎండు గంజాయి, 32.585 కిలోల అల్ప్రా జోలం, 71. 845 కిలోల డైజోఫామ్, 114 గంజాయి మొక్కలు కాల్చి వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు విజయ్ కుమార్, మధుసూదన్ రావు, షాకిర్ అహ్మద్, సత్యనారాయణ, ఎస్సై విక్రమ్ కుమార్, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ప్రెసిడెంట్ సీతారాం ప్రసాద్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



దోమకొండ, జనవరి 6 (ప్రజాజ్యోతి): దోమకొండ మండల యూత్ ప్రెసిడెంట్ సీతారాం ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కదిరె గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం ప్రసాద్, అబ్రబోయిన స్వామి, అండెం శంకర్ రెడ్డి, ఆశ బోయిన శ్రీను, సిద్ధారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, నరేష్, నర్సింలు, బాల్ రాజు, ముదాం శివశంకర్, నాగారపు హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల అమ్మకం వాహనంను ప్రారంభించిన కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, జనవరి 6 (ప్రజాజ్యోతి) ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నిత్యం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపెవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరి కొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఎపిఎం, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లేష్ ముదిరాజ్

* ఐక్యతతో ముందుకు సాగుతా



మెదక్ (ప్రజాజ్యోతి) బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాపన్నపేట్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నీరుడి మల్లేష్ ముదిరాజ్ ని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని బీసీల అందరిని ఐక్యమత్యం చేసి ఏకతాటిపై తీసుకొచ్చి వారి సమస్యలపై ఎప్పటికప్పుడు బీసీ సమాజం కోసం కృషి చేస్తానన్నారు.బీసీల ఐక్యమత్యమే నా బలమని నాపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరియు జాతీయ అధ్యక్షుడు బీసీల టైగర్ ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందన్నారు. మరియు రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గంగారం,వర్కింగ్ ప్రెసిడెంట్ బిమరి శ్రీనివాస్, బెండ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వరూప, ముక్తా బాయ్,మెదక్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోహన చారి, తలారి సంతోష్, రాంచందర్ ,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

* కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి
* బీజేపీ ఓబిసి మోర్చా డిమాండ్




మెదక్ (ప్రజాజ్యోతి ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ను కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విదంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్ డిమాండ్చేశారు. ఆదివారం వారు మీడియా తో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయిస్తామన్నా హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు.పైన తిలిపిన రెండు వాగ్దానాలు అమలు పరచ్చకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమావేశం లో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాత్ తో పాటు రాష్ట కౌన్సిల్ మెంబర్ కొండన్ సుభాష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మందపూరం సతీష్ పటేల్,సీనియర్ నాయకులు లోకేష్, బుద్ధి ఆంజనేయులు , చిరంజీవి,ఈప్ప నరేష్ తదితరులు ఉన్నారు.

## చకచకా ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం

* రూ.౨౦లక్షల చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం
*ఆయా గ్రామాల్లో ఊపందుకున్న పనులు



జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలం లోని పలు గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్ర భవనాల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. అందరికీ వైద్యం అందుబాటు లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గతంలో మండలంలోని పలు గ్రా మాలకు ఆరోగ్య ఉప కేంద్రాలను మంజూరు చేశారు. కానీ ఎన్నో ఏళ్లుగా సొంత భవనం లేక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలల్లోనే వీటిని నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కుప్పానగర్, కంబాల పల్లి, తుమ్మనపల్లి, ఝరాసంగంలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున మంజూరు కాగా ఝరా సంగంలో పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కాగా కుప్పానగర్, కంబాలపల్లి లో పనులు గోడల ప్లాస్టర్ వరకు చేరుకోగా తుమ్మన్పల్లిలో భవనానికి ఇటీవల స్లాబ్ వేశారు. వీటి నిర్మాణం పూర్తయితే సంబంధిత సిబ్బంది, రోగులకు ఎంతో మేలు కలుగనున్నది.



# కొండపోచమ్మ ఆలయం అభివృద్ధికి ఆమడ దూరం

- ప్రతిఏటా లక్షలాది మంది భక్తులు రాక
- అమలుకు నోచుకోని హామీలు
- టాయిలేట్స్ లేక మహిళలకు ఇబ్బందులు
- సంక్రాంత్రి నుండి జాతర ఉత్సవాలు ప్రారంభం
- లక్షల ఆదాయం ఉన్నా అభివృద్ధి అంతంతే



జగదేవపూర్,06జనవరి(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మ వారి ఆలయం అభివృద్ధికి ఆమడదూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలకు ప్రభుత్వం కోట్ల నిధులు కేటాయించిన కొండపోచమ్మ అభివృద్ధిపై చిన్నచూపు చూస్తున్నది. కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ప్రతి భక్తుడు కొండపోచమ్మను దర్శించుకోవడం అనవాయితిగా వస్తుంది. కానీ మల్లన్నపై ఉన్న ప్రేమ కొండపోచమ్మపై తల్లిమీద లేకుండా పోతుందని భక్తుల ఆవేదన. కొండపోచమ్మ జాతర ఉత్సవాలు ప్రతిఏటా సంక్రాంత్రి నుండి ప్రారంభమై ఉగాది వరకు మూడు నెలల పాటు కొనసాగుతాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు ప్రతిఏటా రాష్ట్ర నలూములాల నుండి పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జాతర సమయంలో అమ్మవారి చెంతకు వచ్చిన మంత్రులు ఆలయ అభివృద్ధిపై హామీలు ఇస్తున్నా ఆచరణలోకి వచ్చే సరికి అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం మారినా ఆలయం అభివృద్ధి ఊసేలేదు. మరో నెల రోజుల్లో జాతర ప్రారంభం కానున్నప్పట్టికి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడంలో జాప్యం కొనసాగుతుంది. కొండపోచమ్మ దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయ అభివృద్ధి మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ప్రతిఏటా అమ్మవారి ఆదాయం దాదాపు 50 నుండి 70 లక్షల వరకు ఉంటుంది, అయిన దేవాదాయ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గుడి అవరణలో వసతులు లేక భక్తులకు ప్రతి ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. మూడు నెలల పాటు జరిగే ఈ ఉత్సవాలకు కూడా తాతాక్కలిక వసతులు కల్పించలేక పోతున్నారు. నీళ్ల వసతి, మరుగుదోడ్లు, మూత్రశాలలు సదుపాయాలు సరిగా లేవు. జాతర సమయంలో భక్తులు ప్రైవెట్ వ్యాపారులను ఆశ్రయించావలసిన పరిస్థితి ఉంది.

### గత ప్రభుత్వం హయాంలో...

2017 నవంబర్ లో మాజీ మంత్రి హరీశ్ రావు పాలక వర్గ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి హజరై కొండపోచమ్మ అభివృద్ధికి వందకోట్ల నిధులు కేటాయిస్తామని యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తర్వాత డిసెంబర్ 1న అప్పటి ఎంపీ ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. వంద నుండి రెండ వందల కోట్ల నిధులతో యాక్షన్ ప్లాన్ చేసి అభివృద్ధి చేస్తామన్నారు.అలాగే గుడి ముందు ఉన్నాచెరువును ట్యాంక్ బండ్ గా మారుస్తామని హమి ఇచ్చారు.కాని నేటికి నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు. కాని గుడికి సంబందించి గుంట భూమి లేకపోవడంతో 273లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని అప్పటి తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారుల హడవిడి తప్ప భూమిని గుర్తించలేక పోయ్యారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కొండ పోచమ్మను దర్శించుకోని సొంత డబ్బులు కోటి రూపాయాలతో అభివృద్ధి చేస్తానని యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు గుడిని పరిశీలించారు తప్ప అభివృద్ధి ముచ్చట ముందుకు పోలేదు. మంత్రులు ఇచ్చిన మాటలు నీటిమూటలుగా మారిపోయ్యాయి.అలాగే స్వయంగా అప్పటి సీఎం కేసీఆర్ 2019 మే నెలలో కొండపోచమ్మ ఆలయం వద్ద చండియాగం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. రూ. నలుబై కోట్లతో ఆలయ అభివృద్ధి కి యాక్షన్ ప్లాన్ చేయాలని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అయినప్పటికీ అభివృద్ధిలో అడుగు ముందుకు పడలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న విధంగా గత ప్రభుత్వం హామీలు నీటి మూటాలుగానే మిగిలిపోయాయి.

### రెగ్యులర్ పాలకవర్గం లేక..

కొండపోచమ్మ ఆలయ పాలకవర్గం గత ఆరేళ్లుగా తాత్కాలిక కమిటీలతోనే కొనసాగుతుంది. రెగ్యులర్ పాలకవర్గం లేదా ఆలయం అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఉత్సవాల సమయంలో దేవాదాయ శాఖ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి ఉత్సవాలను ముగిస్తున్నారు తప్పా అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ఉత్సవ కమిటీ అయినా 14 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా, కొత్తగా పునరుద్దరణ కమిటీని నలుగురు సభ్యులతో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు నలుగురు సభ్యులు పాలకవర్గం సభ్యులుగా కోనసాగనున్నారు.

### కొత్త ప్రభుత్వంపై ఆశలు...

కొండపోచమ్మ ఆలయ అభివృద్ధి పై భక్తులు, స్థానికులు కోటి ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో హామీలతో గడవగా ప్రస్తుతం కొత్త ప్రభుత్వంలోనైనా అమ్మవారి ఆలయం అభివృద్ధికి నోచుకుంటుందని భక్తులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం జాతర ఉత్సవాలకు నెల సమయం ఉండడం వల్ల సంబంధిత మంత్రి స్పందించి కనీస వసతుల కల్పన చర్యలు తీసుకుని సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.ఆలయం వద్ద మూత్రశాలాలు, మరుగుదోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. అలాగే పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# పీకల్లోతు కష్టాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు







* పనికి తగ్గ వేతనం కరువు
* ప్రతి ప్రభుత్వ పనుల్లో వీళ్ళే కీలకం
* ఇచ్చే తక్కువ జీతాలకైనా ఎదురుచూడాల్సిందేనా..?
* సంక్రాంతి వరకైనా వేతనాలు అందేనా..?

జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ ) పని చేయించి ప్రభుత్వానికి ఎంతో పేరు తీసుకువచ్చిన వీళ్లను మాత్రం ప్రభుత్వం మరుస్తోంది. ఎంతో కష్టపడుతున్న పనికి తగ్గ వేతనాలు మాత్రం అందించడం లేదు. చాలీ చాలని జీతాలతో జీవనం సాగిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల బాధలు అంతా ఇంతా కాదు. ముందుకు వెళితే నుయ్యి, వెనక్కి వెళ్తే గొయ్యి అన్నట్టుగా కక్కలేక మింగలేక ఎంతో మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇచ్చే అ చిన్న జీతమైనా ప్రభుత్వాలు సమయానికి బందించకపోవడంతో, కుటుంబాలను పోషించలేక ఎంతో మంది ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పుల పాలవు తున్నారు. అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాలపై నవ తెలంగాణ స్పెషల్ ఫోకస్..

### పూర్తి వివరాల్లోకి వెళ్తే

తెలంగాణ వ్యాప్తంగా 7600 మంది ఉద్దేశంతో సర్కార్ : ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 640, జహీరాబాద్ తాలూకా 85, ఝరా సంగం మండలంలో 24, మంది అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. అలాంటి వీరు ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం దాకా ఏదో ఒక ప్రభుత్వ పనిలో నిమగ్నమై పనిచేస్తూనే ఉంటారు. అంతేకాదు కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ప్రతి సర్వేలో ఫీల్డ్ అసిస్టెంట్లను భాగం చేస్తూ పనిచేయిస్తూనే ఉంది. ఓ వైపు ఉపాధి హామీ పని నడిపిస్తూనే, మరోవైపు ఈ పనులు చేస్తూ గ్రామాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాల విషయంలో ప్రభుత్వా లు అలసత్వం వహిస్తున్నాయి. చాలీ చాలని జీతాలతో బ్రతుకు వెళ్లదిస్తున్న వారికి ఇచ్చే జీతాలు అయినా సరైన సమయానికి ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.

### పనులు ఎక్కువ వేతనం తక్కువ

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథరంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు పనులు కల్పిస్తూ ప్రభుత్వా నికి ఎంతో బాసటగా ఉంటున్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, స్మశానవాటికలు, మరుగుదొడ్లు, రైతు వేచడలు, క్రీడా ప్రాంగణాలు, సీసీ రోడ్లు, సర్సరీలు, పండ్ల తోటలు, పశువుల పాకలు, కూరగాయల తోటలు, బావుల తవ్వకాలు, కల్లాల నిర్మాణాల్లో ఇలా ఎన్నో పనులలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో వీళ్ళు చేసిన కష్టానికి ఎన్నోసార్లు జాతీయస్థాయిలో అవార్డులు రూడా వచ్చాయి. ఈ విధంగా ప్రభుత్వానిరి బాసటగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాన్ని వాడుకొని వాళ్లకి ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం వహిస్తున్నాయి. వారి డిమాండ్లను నెరవేర్చకుండా ఇబ్బందు లకు గురి చేస్తున్నాయి.

### డిమాండ్స్:

(1)18 ఏళ్లుగా పనిచేస్తున్న పేస్కేల్ లేదు (2) హెల్త్ కార్డులు అందించాలి. (3) ఉద్యోగ భద్రత కల్పించాలి (4) 4779 పని దినాల సర్కిటర్ రద్దుపరిచి లిస్టు 3 ద్వారా ఉద్యోగాలు కోల్పోయిన వారిని విధుల్లోకి తీసుకోవాలి. (5) చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో వారి కుటుంబా లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.(6) కొత్త గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి. ఉదయం లేవగానే పలుగు, పారా, నెత్తిన పెట్టుకొని గ్రామస్తులంతా ఉపాధి హామీ పనికి వెళుతూ ఉంటారు. అలాంటి ఈ పథకం ద్వారా పేదలకు చేయూతను అందించా లనే ఉపాధి హామీ పనిని చాలా అట్ట హాసంగా నిర్వహిస్తోంది. దీనికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అలాంటి ఉపాధి హామీ పనిని ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ, సక్రమంగా నడిపిస్తూ ప్రజలతో మమేకమై ఉంటారు ఫీల్డ్

### అప్పుల పాలయ్యం

ఉదయం లేచినప్పటి నుంచి పనిలోనే నిమగ్నమై ఉంటాం. ప్రమాదాలు జరిగిన మాకు భరోసా లేదు. ఇప్పటికీ ఎంతో మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రమాదాల బారిన పడ్డారు. చాలామంది ఆనారోగ్య సమస్య లతో బాధపడుతున్నారు. అయినా ఏ రోజు కూడా విధుల్లోకి వెళ్లకుండా ఉండడం లేదు. ఇంత పని చేస్తున్న సమయానికి జీతాలు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నాం దయచేసి మా బాధలు సర్కార్ గ్రహించాలి.ఈశ్వర్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఝరాసంగం మండల అధ్యక్షుడు.

### కష్టం పెద్దది.. జీతం చిన్నది

ఉదయం లేవగానే పని కోసం వచ్చే వారిని కలుస్తాం. పని అయిపోగానే ఏదో ఒక సర్వే పేరుతో మమ్మల్ని సర్కారు వారు ఉపయోగిం చుకుంటున్నారు. ఇంత కష్టపడినా చాలీ చాల ని జీతమే.. అది కూడా సమయానికి రాదు. రెండు నెలల నుంచి జీతాలు రావట్లేదు. సంక్రాంతి పండుగ వరకైనా జీతాలు వేయండి

**రాచన్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఝరాసంగం మండలం ఉపాధ్యక్షురాలు**

### జీతాలు లేవు.. ఇబ్బంది అవుతుంది

ఆహర్నిశలు కష్టపడుతున్న మాకు గుర్తింపు లేదు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం లేవగానే గ్రామంలో తిరిగి ఎంతోమందికి ఉపాధి హామీ పథకం ద్వారా పను కల్పిస్తున్నాం. పారదర్శకంగా పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదు. మా డిమాండ్స్ నెరవేర్చి మాకు గుర్తింపునివ్వండి. శశి కాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంప్లాయిస్.

## తప్పుడు పత్రాలతో.. ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతి
* సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు



నర్సాపూర్(ప్రజాజ్యోతి) తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, కబ్జా నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు.సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతి పత్రాన్ని అందజేశారు.నర్సాపూర్ మండలం పరిధిలోని జక్కపల్లి తండాకు చెందిన గిరిజన వ్యక్తి సోమ్లాకు గ్రామానికి చెందిన దండి మల్లయ్య తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 20 గుంటలను గతంలో సోమ్లాకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయక పోగా మల్లయ్య మరణానంతరం తన భార్య లక్ష్మి పేరు పై పౌతి అయ్యింది.ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్నటువంటి భూమిని వారి కుమారులు తప్పుడు పత్రాలు సృష్టించి హైదరాబాదుకు చెందిన ఓ వ్యక్తికి అమ్మడం జరిగింది.ఈమధ్య గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన కలెక్టర్ రాహుల్ రాజుకు బాధితులైన గిరిజనులు విషయమై వివరించడంతో స్థానిక ఆర్డీవోను ప్రభుత్వ భూమితో పాటు వారి భూమిని కూడా కాపాడాలని ఆదేశించారు.గతంలో గిరిజన వ్యక్తి సోమ్లా కొనుగోలు చేసిన భూమిలో 1971 నుండి నేటి వరకు కాస్తులో ఉన్నామని,కాస్తులా లేని ప్రభుత్వం భూమి తప్పుడు పట్టాలతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు.86/2 లో మోడల్ స్కూల్ ఉందని ప్రభుత్వం నూతనంగా ఇంటిగ్రేటెడ్ స్కూలును మంజూరు చేశారని,వెంటనే భూమిపై సరైన విచారణ జరిపి న్యాయబద్ధంగా ప్రభుత్వ భూమి కాపాడాలని కోరారు.ఆయన వెంట రామచంద్ర య్య, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, సంఘ గౌడ్,చంద్రయ్య,విట్టల్ నాయక్, దౌర్య నాయక్, రెడ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి ఎర్రం శివ పుట్టినరోజు వేడుకలు



చిన్నాకోడూర్, జనవరి 6(ప్రజా జ్యోతి): అమ్మ ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి ఎర్రం శివ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి నిరుపేదలకు పండ్లు పలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంతెన మణికుమార్ ,ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ ఆలోచన మేరకు ఆశయంలో అమ్మ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు సహాయ సహకారం నిరుపేదలకు నా సహకారం ఎల్లవేళలా ఉంటుంది .నా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి సభ్యులు శిల్పరాజ్ ,ఎండి జాఫర్, రాజు, శంకర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన ఉత్సవ్ కు తరలి వెళ్లిన రైతులు

జగదేవపూర్, 06జనవరి(ప్రజాజ్యోతి) రాష్ట్రపతి నిలయం, బొల్లారం, సికింద్రాబాద్ నందు ఈ నెల 02 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరగుచున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమం ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుండి సోమవారం 30 మంది ఉద్యాన మరియు ఇతర రైతులు తరలి వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పూల మరియు ఉద్యాన పంటల ఎగ్జిబిషన్ ను తిలకించి ఉద్యాన పంటల్లో వచ్చిన అధునాతన పద్ధతులు గురించి తెలుసుకోవచ్చును అన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలేది ?
టిపిటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్



కొల్చారం (ప్రజాజ్యోతి ) ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాల హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగులకు హామీలను నెరవేర్చాలని టి పి టి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం కొల్చరం మండలములో పలు పాఠశాలలను సందర్శిస్తూ సమస్యల సేకరణ చేశారు.స్థానిక కొల్చారం ఉన్నత పాఠశాలలో కాలమణిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డి. ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగం గౌడ్, పిండియాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పద్మక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లిఖార్జున్ గౌడ్



మెదక్ ( ప్రజాజ్యోతి ) ఉద్యమ నాయకురాలు మాజీ ఎ మ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మ దే వేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని సోమవారం నా డు హైదరాబాద్ లోని ఆమె నివాసం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ సెక్రటరీ జనరల్ గడ్డమీది కృష్ణ గౌడ్ లు పద్మక్క ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువా తో సన్మానించి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే చరవతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి

**యాలాల్ జనవరి 6 ప్రజా జ్యోతి**



తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో నియోజక వర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ముకుందాపూర్ సిరెల్లి సాయప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలో 11 కెవి విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యే చెరువుతో ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక నిధులను తీసుకురావడంలో ముందున్నారన్నారు. కొడంగల్ తాండూర్ లను హైదరాబాద్ సికింద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం హర్షనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ముకుందాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధి కొరకు అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటానన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటులో సహకరించిన అధికారులకు, ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# కాంగ్రెస్ 6గ్యారంటీల పేరుతో మోసం

**అంకెల గారడికే పరిమితమైన రేవంత్ సర్కార్**

**ఎన్నికల సమయంలో రైతు బంధు రూ.15 వేల హామిని 12 వేలకు తగ్గింపు సరి కాదు**

**బషీరాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల)**

**బషీరాబాద్ జనవరి06 ప్రజా జ్యోతి**




కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బషీరాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) అన్నారు నర్సిరెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతుబంధు ఎకరానికి రూ.15000 వేలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15000 వేలు ఇవ్వాలని, రూ.12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు.రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తాఉన్నది.మిగిలిన రైతులకు రావల్సిన రు.2 లక్షల రుణమాఫీ ఇంక తేల్చకుండనే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.15000 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నమని అన్నారు.

# ప్రజావాణికి 120 ఫిర్యాదులు

- తత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ ప్రతినిధి జనవరి06( ప్రజా జ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల





సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ సుధీర్ , ఆర్ డి ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్ తప్పనిసరి
-కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి

**తాండూర్ జనవరి 6 ప్రజా జ్యోతి :**
వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సుఖాంతవంతమైన ప్రయాణం సాగించడం కోసం పోలీసులకు సహకరించాలని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వాహనదారులకు సూచించారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సూచనల






మేరకు 33 వ వారోత్సవాలను పురస్కరించుకొని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని చెప్పారు. అదేవిదంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ లు వాహనదారులు ఉన్నారు.

# జిల్లాలో 10 లక్షల మంది ఓటర్లు

## – తుది జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి06(ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్





లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తుది ఓటర్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 10 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యాయన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తుది ఓటర్ ముసాయిదా జాబితాలో 10,00,032 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,92,613 మంది పురుషులు, 5,07,644 మంది స్త్రీల ఓటర్లతో పాటు 45 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,71,060 మంది ఓటర్లకు గాను 1,35,522 మంది పురుషులు, 1,35,528 మంది స్త్రీలు, 10 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,34,933 మంది ఓటర్లు నమోదు కాగా 1,16,388 మంది పురుషులు, 1,18,524 మంది స్త్రీలు, 21 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,47,783 ఉండగా 1,19,824 మంది పురుషులు 1,27,952 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,526 మంది ఓటర్లలో 1,20,879 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,25,640 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 7 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 549 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పరిగి లో 247, వికారాబాద్ 79, తాండూర్ 53, కొడంగల్ లల్లో 170 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫరెవర్ మిసెస్ ఇండియా తెలంగాణ విజేతగా ఆది ఆంధ్ర రమాదేవి

**శేరిలింగంపల్లి,జనవరి 06 (ప్రజాజ్యోతి):** ప్రఖ్యాత ఫరెవర్ మిసెస్ ఇండియా 2024 లో ఆది ఆంధ్ర రమాదేవి తెలంగాణ రాష్ట్ర విజేతగా గెలిచారు. ఈ ఈవెంట్ జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో జరిగింది.ఈ వేడుకలో ఈ టైటిల్ అందుకున్నారు. ఈ టైటిల్ కోసం అనేక మంది పోటీపడ్డారు.ఆమె అద్భుతమైన ప్రదర్శన అందరిని మెప్పించింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టైటిల్ నెగ్గడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఇది ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలో పుట్టి పెరిగిన రమాదేవి చరిత్రలో చరిత్ర పట్టభద్రురాలు.ఒక రకంగా చెప్పాలంటే మల్టీ–టాలెంటెడ్.తన శక్తి సామర్థ్యాలతో వివిధ రంగాలలో కెరీర్‌ను నిర్మించుకున్నారు. ఒక కన్సల్టెన్సీలో హెచ్ ఆర్ ప్రొఫెషనల్‌గా పని చేశారు. కాల్ సెంటర్ పరిశ్రమలో అనుభవాన్ని సంపాదించారు.నటనపై ఉన్న అభిరుచి ఈటీవీ సీరియల్ శివలీలలులో 'మునికన్య పాత్రలో నటించటానికి ప్రేరణ ఇచ్చింది. 'పక్కా తెలంగాణ అమ్మాయి అని గర్వంగా చెప్తుంటారు. నటన, మోడలింగ్ పట్ల అభిరుచి కలదు. ఆమె ఒక జంతు ప్రేమికురాలు, సృజనాత్మకతకు మారుపేరుగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా జరిగిన ఫరెవర్ ఫ్యాషన్ వీక్లో ఆది ఆంధ్ర రమా దేవి ప్రధాన డిజైనర్ల తాజా కలెక్షన్లను ప్రదర్శిస్తూ.. తన మోడలింగ్ ప్రతిభను చూపించారు. అంతర్జాతీయ ఖ్యాతి గల షీ లోబో ఫ్యాషన్ వీక్, ఫరెవర్ మిసెస్ ఇండియా 2024 పోటీకి నృత్య దర్శకత్వం వహించారు. ఈ వేడుకలకు ప్రొఫెషనల్ లుక్‌ను అందించారు.




# దీప్తి శ్రీనగర్ లో వారి అక్రమ షెడ్డు పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం లని చందానగర్ డివిజన్ పరిధిలో సెక్షన్ అధికారి సహకారంతో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ లోని రోడ్ నెంబర్ 2 ఆర్టీసి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 400 గజములలో భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణం పైన స్థానికులు భారీ ఎత్తున ఫిర్యాదులు చేసిన గాని జిహెచ్ఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంటున్నారు. ఓ సెక్షన్ అధికారి అయితే ఫిర్యాదుదారులను బెదిరించడం గమనార్హం ఇట్టి షెడ్డు నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు గతంలో కూడా ఇలాగే ఏలాంటి అనుమతులు లేకుండా ఇదే దీప్తి శ్రీనగర్లో రెండు షెడ్లు నిర్మించి వ్యాపారం చేస్తున్నాడు. అతనికి ఇలాంటి వ్యవహారాలు అలవాటు అయినాయి కాబట్టి జిహెచ్ఎంసి అధికారులను లొంగదీసుకుని అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఇట్టి నిర్మాణం వలన ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో నష్టం చేకూరుతుంది జిహెచ్ఎంసి నిధులకు భారీ ఎత్తున గండి పడుతుంది కావున వెంటనే సంబంధిత అధికారులు అయినటువంటి డిప్యూటీ కమిషనర్ గారు ఏసిపి గారు పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణం పైన చర్యలు తీసుకుంటూ ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని సెక్షన్ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి.



# అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**అన్నదానంతో ఎంతో పుణ్యఫలం లభిస్తుంది: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నవితరణ**

**నందిగామ, జనవరి 06(ప్రజాజ్యోతి):**
కఠిన నియమ నిష్ఠలతో దీక్ష చేసే అయ్యప్ప మాల ధారణ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని షాద్ నగర్ మాజీ



ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఇరుముడి కట్టుకున్న స్వాములు సురక్షితంగా శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకుని రావాలని కోరారు. ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని



కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సతీషన్ గిరీషన్ నాయర్ గురుస్వామి, లక్ష్మయ్య గురుస్వామి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జిల్లెల రామ్ రెడ్డి కొంకళ్ల చెన్నయ్య, జంగ నరసింహులు యాదవ్, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అగ్గనూరు బస్వం, వావిలాల సుజీవన్, వంకాయల రాంరెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, చాకలి నర్సింలు, తుమ్మల నర్సింలు స్వామి, మురళీమోహన్ (అప్పి), చించేటి కృష్ణ, జంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి, శ్రీను, బాలు, వెంకటేష్ ప్రతాపన్న వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులతో చల్లగా ఉండాలి


## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

## హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఖాజా గరీబ్ నవాజ్ చాదర్ కు ప్రత్యేక ప్రార్థనలు

**కొత్తూర్, జనవరి 06(ప్రజాజ్యోతి):**
కొలిచిన భక్తులకు కొంగు బంగారం అజ్మీర్ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్



గందోత్సవం సందర్భంగా దర్గా భక్తులు జేపీ దర్గా నుండి చాదర్ సమర్పించబోతున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఖాజా, నసీర్, హాబిబ్ ఆధ్వర్యంలో అజ్మీర్ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ కు సమర్పించనున్న చాదర్ వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా హాజరత్ జహంగీర్ పీర్ దర్గాకు కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. బాబాపై అపారనమకంతో ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి నుండి అజ్మీర్ తరలి వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక నిర్వహిస్తున్నాడు ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఆధ్యాత్మిక శక్తిని నమ్ముకున్న వారు సమాజంలో ఎన్నటికీ చెడిపోరని, మంచి చెడు గ్రహించి ఆధ్యాత్మికంగా మసులుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అజ్మీర్ భక్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాజా నసీర్ హబీబ్ తోపాటు మహమూద్, సందాని, హాలేద్ వాజిద్ రఫీక్, అజీమ్ షబ్బీర్ రహమత్ అమీర్ జిలాని జమీర్ జావీద్ సద్దాం ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా ఉచిత కుట్టు మిషన్లు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే.హనుమంతరావు**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 06(ప్రజా జ్యోతి):**



తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వార ఉచిత కుట్టు మిషన్ లు అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ అధికారి కే.హన్మంత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగా ఉన్న క్రిస్టియన్ మైనారిటీ మహిళలు జనవరి 20 లోపు ఆన్లైన్ టీజీఒ బిఎంఎంఎస్ వెబ్సైట్: %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వార దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార బద్రత కార్డ్ లేదా గ్రామీణ వారికి 1.50 లక్షల తో పాటు పట్టణ ప్రాంతం వారికి 2.00 లక్షలు మించకుండ ఆదాయం ఉండాలని తెలిపారు. కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలర్ ధ్రువీకరణ పత్రము, ఆదార్ కార్డు కలిగి ఉండాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7993357103 ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**కొడంగల్ జనవరి 6 ప్రజా జ్యోతి న్యూస్ :**
మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాని మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ,




ఎం పి ఓ జైపాల్ రెడ్డి, ఏపీవో రాములు హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఎంపీడీవో కార్యక్రమంలో ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని మండల తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు, మండల ప్రజలు ఆయా శాఖలకు చెందిన తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఉత్తమ లయన్ జోన్ చైర్మెన్ గా లయన్ కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):** లయన్స్ క్లభ్ ఉత్తమ జోన్ చైర్మెన్ గా చందానగర్ కు చెందిన కొండ విజయ్ కుమార్ ఏంపికయ్యారు.




లయన్స్ క్లభ్ జోనల్ చైర్మెన్ గా 6 నెలల క్రితం భాధ్యతలు స్వీకరించిన కొండ తన జోన్ పరిధిలోని క్లభ్ లతో పాటు క్లభ్ సభ్యులచే సేవా కార్యక్రమాలతో పాటు లయన్స్ సేవలను మరింత విస్తృతం చేయడంలో చేసిన కృషి పట్ల కొండ విజయ్ కు ఆవార్డు అందచేసినట్లు లయన్స్ రీజియన్ చైర్మెన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. లయన్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమ నేను బాబురావు చేతుల మీదుగా కొండ విజయ్ కుమార్ ఆవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా కెవి.రమణారావు

**రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు**

**ముషీరాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా రెండవసారి కెవి.రమణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉ



త్కుర్ రాజేంద్రనాథ్ ను ఉప్పల లక్ష్మణ్ సారథ్యంలో, ఎన్నికల అధికారి మహమ్మద్ ఖాసిం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ జూమ్ సమావేశం ద్వారా అభినందనలు తెలిపి వివిధ జర్నలిస్టుల సమస్యలపై ఆయన మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీతం లేని ఉద్యోగంతో ఒక సమయం అంటూ లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే వారే జర్నలిస్టులని, కొనియాడుతూ నిజమైన జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించే దిశగా, పార్లమెంటు సభ్యుడిగా జర్నలిస్టుల రైల్వే పాసుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. చార్మినార్ శాసనసభ్యులు మీర్ జుల్ఫికర్ ఆలీ, ఎన్.యు.జె మాజీ అధ్యక్షులు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ మెంబర్, టీజేఏ, జాప్ గౌరవ సలహాదారుడు ఉప్పల్ లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, టిడిపి స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఏఎస్.రావు హాజరై నూతన కమిటీకి అభినందించి మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు మోహన్ యాదవ్, మహమ్మద్ గోరి, మహమ్మద్ ఖలీల్, హాఫీజ్, షైక్ హసీనా, హబీబ్, హరీష్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సూర్యనారాయణ రెడ్డి, తమిళనాడు రాష్ట్రం నుండి ఎన్.యు.జే కన్వీనర్ రవి మీనాక్షిసుందరం, టీజేఏ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. నాట్య గురువులు నాగసుధా గోపాల్, సురేఖ ప్రసాద్, మాగంటి వసుధ, శిష్య బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావాలి

### అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి

**జగిత్యాల, జనవరి 6, ప్రజా జ్యోతి:**
గత సంవత్సరం డిసెంబర్ నెలలో స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలలో ఎంపికైన 22 మంది మంది




విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుచున్న రాష్ట్రస్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన , రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో పాల్గొనుటకు వెళుతున్న విద్యార్థుల బస్సుకు అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై మన జగిత్యాల జిల్లాకు గుర్తింపు తేవాలని వారు కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ డిసిఇబి సెక్రెటరీ మురళీ మనోహర చారి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు గైడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్ సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్, జనవరి 6, ప్రజా జ్యోతి**
జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్ 21 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి వసతి సౌకర్యాలను విద్యార్థినులను అడిగి






తెలుసుకున్నారు.మోడల్ స్కూల్ లో ప్లే గౌడ్,డైనింగ్ హాల్,స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏర్పాటుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత దేవి,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి, డి ఈ మిలింద్, ప్రిన్సిపాల్ సరిత దేవి,ఎం పి ఓ రవి బాబు,ఎం ఈ ఓ గాయత్రి,ఏ ఈ రాజమల్లయ్య, నాయకులు బాలముకుందం, రజిత శేఖర్,బోడ్డు దామోదర్, దుమాల తిరుపతి,నాగిరెడ్డి గంగారెడ్డి,ఆరే రవి,నక్క హరీష్,సత్తయ్య,కార్యదర్శి మహేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు,పాల్గొన్నారు.

## తప్పు లేకుండా చితకబాదిన ఎస్సై.. బాధితుడి ఆరోపణ

### నిబంధనలకు లోబడే చర్యలు తీసుకున్నాం: ఎస్సై

**కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎస్సై పై



ఎస్పీకి ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం రోజు చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి తాను డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులను గమనించకుండా వేగంగా బైక్ నడుపుకుంటూ వెళ్లిపోయినందుకు ఎస్సై సందీప్ తన ఇంటి మీదకు వచ్చి దాడి చేసి కొట్టాడని సోమవారం రోజు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.అనంతరం మండల కేంద్రంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ చిన్న తప్పిదానికి చితకబాదారని చెవికి గాయమైందని బాధితుడు పేర్కొన్నాడు.పోలీసులు ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

### నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నాం : ఎస్సై సందీప్



నిబంధనలకు లోబడే

యువకుడిని అకారణంగా చితక బాధారన్న ఆరోపణలపై స్థానిక ఎస్సై సందీప్ ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రోజు రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తూ విధి నిర్వహణలో ఉన్న తమపైకి అతివేగంగా బైక్ నడుపు కుంటూ రావడమే కాక వారించినా పోలీస్ సిబ్బందిని పరుష పదజాలంతో దూషించాడని ఎస్ఐ తెలిపారు.అతని ఇంటి పైకి వెళ్లి దౌర్జన్యం చేయలేదని,ఈ తతంగాన్ని గ్రామస్తులు గమనించారని తాము నిందితుడి పై చర్యలు తీసుకున్నామని ఎస్సై తెలిపారు.

## భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం,జనవరి 06,ప్రజాజ్యోతి:**
ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం కరీంనగర్ లో చోటుచేసుకుంది,టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ దురుషేడ్ గ్రామానికి చెందిన నేతి తిరుపతి 47 సం. సుతారి పని చేస్తూ జీవిస్తున్నాడు, సోమవారం ఉదయం జ్యోతి నగర్ లోని ఓ కొత్త బిల్డింగ్ లో రెండో అంతస్తులో తడక కట్టుకొని తాపీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి కిందపడ్డాడు. బలమైన గాయలు కావడంతో ఆసుపత్రికి తరలించాగా మృతి చెందాడు.
మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు,

## మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నాం

### ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలి: విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి (జనవరి 06)ప్రజా జ్యోతి:**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు.మొదటగా కోటిలింగాల లోని కోటేశ్వర స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ,ఇరిగేషన్,రెవెన్యూ,ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్లో పాల్గొని ఆలయ అభివృద్ధి, ఇతరత్రా అంశాల పై అధికారులు వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించారాదని,ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు ఏమి ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సదుపాయం,మరుగుదొడ్ల నిర్మాణం వంటివి పూర్తి చేయాలని,వచ్చే భక్తులకు బట్టలు మార్చుకోవడానికి శాశ్వత షేడ్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,మండలానికి సంబంధించిన సాగు నీటికి విషయంలో కూడా రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఒక ప్రాంతంలో ప్రాజెక్టు ను ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి సి యస్ ఆర్ నిధులను వినియోగించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు వాటిని పట్టించుకోలేదని,గత ప్రభుత్వంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటినీ సిద్దిపేటకి తరలించడం జరిగిందని,మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నామని ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలన్నారు.అదే విధంగా ఈ ప్రాంత పారిశుధ్యం విషయంలో కూడా 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరు అయి ఉన్నాయని మరో 3 లక్షల రూపాయల అవసరం ఉందని అధికారులు చెప్పడం జరుగుతుందని,దానికి నా ఏసీడీపీ నిధులనుండి 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని ఈసందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

### అన్ని హాస్టళ్లను తనిఖీ చేయండి.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
### ఎంపీడీవోలు తహసీల్దార్లు ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి
### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**
కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు, ధరణి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని సూచించారు.త్వరలో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి లో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తమ పరిధిలోని భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు.యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక



అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్నఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

- రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వ వాటా ముప్పైకోట్లు ఇవ్వడం వల్లనే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు నడుస్తున్నాయి
- మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుట కొరకు కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకున్నాడు
- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు
- రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదట
- సుడా ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6,(ప్రజాజ్యోతి)**
కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గు చేటని ప్రజలకు బండి సంజయ్ కుమార్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయి. మల్టీపర్పస్ పార్క్ పనులు గాని స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు గాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు గాని రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు



గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం,సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నాం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్ కార్పొరేటర్ భూమాగౌడ్ నాయకులు ఆర్ష మల్లేశం, కాషెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గంట శ్రీనివాస్,ఆకుల నర్సయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్, జక్కుల మల్లేశం,కొట్టె ప్రభాకర్,వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, అశ్రఫ్,శేహెన్షా,పెద్దిగారి తిరుపతి, సుదర్శన్,ఎల్లారెడ్డి,హనీఫ్, మహమ్మద్ భారీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**గోదావరిఖని , జనవరి 6(ప్రజాజ్యోతి)**
రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు



పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాదరబోయిన రవికుమార్,దీటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు రూ.12వేల చొప్పున రైతు భరోసా పథకం,వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించడం అభినందనీయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు.రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.యువజన కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు పాతపల్లి ఎల్లయ్య,కొలిపాక సుజాతా,బొమ్మక రాజేష్,గట్ల రమేష్,కొప్పుల శంకర్,నాయిని ఓదెలు,చుక్కల శ్రీనివాస్,యుగంధర్,సింహాచలం,దాసరి విజయ్,ఆడెపు దశరథం,నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్,మాలెం మధు,బుర్ల శ్రీనివాస్,ఎండి గఫూర్,బాబు మియా,కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్,పూసల శ్రీనివాస్,సది,అల్లి శంకర్,గౌస్,ఆవిద్, నాంపల్లి,దొంతుల కిరణ్,శోభ,శారద,రజిత, కనక లక్ష్మి,సుజాత పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్ జనవరి 6 ( ప్రజా జ్యోతి ):** లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్



ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా లయన్స్ క్లబ్ అవార్డు అందుకోవడం,అలాగే ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, ఆడెపు సదానందం,జూపల్లి తిరుమల్ రావు,ఎరబల్లి సుధీర్ రావు,పల్లా అనిల్, హరహ చక్రవర్తి,నోముల వేణుగోపాల్,నరేందర్,కోడూరి సతీష్,కోడూరి వెంకటేశం,సతీష్,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ

**యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి**
**యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర**

**కరీంనగర్ బ్యూరో,జనవరి 6, (ప్రజాజ్యోతి)**
యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని,ఆరోగ్యకరమైన జీవనానికి




యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు,ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ రమణాచారి,మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

## 15 వేలు ఇస్తమని రైతులను మోసం చేశారు

**కాంగ్రెస్ అంటేనే మోసాలకు, నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**
రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా



ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేడు రూ .12 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ."ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిండని, కాంగ్రెస్ మేనిఫెస్టో , ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని.. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరికి జ్యోతిరావు పూలే ఎక్సలెంట్ అవార్డు

కొత్తగూడెం/ జనవరి 6 (ప్రజా జ్యోతి): హైదరాబాదులో సోమవారం గాడ్స సన్ హెూలీ స్పిరిట్ టెక్నాలజికల్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను ముందుండి నిరుపేద







విద్యార్థులకు విద్యా ఉపాధి వైద్యం అందించాలని ధ్యేయంగా తన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సహకారాలు అందించిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరికి గుర్తింపు పొందిన సంస్థ గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూ యార్క్ యు ఎస్ ఏ సినీ నటుడు బాలిరెడ్డి పృథ్వీరాజ్ చేతులమీదుగా జ్యోతిరావు పూలే ఎక్సెన్స్ అవార్డును అందుకున్నారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పన చౌదరి చేసిన సమాజంలో విశిష్ట సేవలను గుర్తించి ఇలాంటి అరుదైన గౌరవం రావడం చాలా శుభ పరిణామం ఆమె చేస్తున్నటువంటి సేవలను గుర్తించి అవార్డుతో ఆమెను సత్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ ఆర్ దొరస్వామి, మణి మహేష్, మహిళా ఆర్టిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి మేమున్నామనే భరోసా

### రూ. 20 వేల ఫిక్స్డ్ బాండ్ అందజేత

ఇల్లందు/ జనవరి 6, (ప్రజాజ్యోతి) : తమతో చదువుకున్న స్నేహితుడు కష్టాల్లో ఉంటే తోటి స్నేహితులు ఆ కుటుంబానికి భరోసాగా నిలవడం అరుదు. కానీ ఆ స్నేహితుడికి మేమున్నామని ధైర్యం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇస్తూ కొందరు స్నేహితులు ముందుకు రావడం గర్వకారణం. ఇదే కోవలో తమతో విద్యనభ్యసించిన మిత్రుడు ఆరోగ్యం బాగాలేక



మృతి చెందడంతో ఏదో ఒకరకంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకున్నారు. తోటి మిత్రులు పట్టణంలోని స్టేషన్ బస్తీకి చెందిన యుద్ధమూరి వెంకటేశ్వర్లు రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారి స్నేహితుడి పాప పేరుపై రూ. 20 వేలను ఫిక్స్ చేసి బాండ్ ను అందజేశారు. అంతేకాకుండా తమతో చదివిన మరికొంత మంది స్నేహితులు సైతం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని స్నేహితుడు పోరండ్ల సునీల్ తెలిపారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన మిగిలిన స్నేహితులు కలిసి ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా తమ స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని పోరండ్ల సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ముద్దుల సునీల్, పి. నారాయణ, కిషన్, కుమారస్వామి, అశోక్, జానీ పాషా, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



ఇల్లందు/ జనవరి 6,(ప్రజాజ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారిపై ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా పేకాట, కోడి పందాలతో ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. పేకాట, కోడిపందాలు ఆడిన, నిర్వహించిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

## ప్రగతి వనం పార్క్ ను సందర్శించిన కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు

రుద్రంపూర్ సింగరేణి /జనవరి 6 , ( ప్రజాజ్యోతి) : రుద్రంపూర్ లోని ప్రగతివనం పార్క్ ను సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు సందర్శించారు. అనంతరం ప్రగతివనం పార్క్ ను, చెరువును, బతుకమ్మను నిమజ్జనం చేయు ఘాట్ ను అదేవిధంగా నూతనంగా నిర్మించిన ట్యాంకుబండ్ ను అలాగే ఆర్చ్ నిర్మాణం కొరకు స్థలమును అలాగే పార్కును సందర్శించడానికి వచ్చిన వీక్షకుల వాహనాలను పార్కింగ్ చేయి స్థలాలను పెంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెరువులో బోటింగ్ కు కావలసిన పనులను పూర్తి చేయాలని ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ ఆదేశించారు. ప్రగతి వనం పార్క్ ను ఇంకా నూతనంగా ఆధునికరించాలని అందుకు అవసరమైన వసతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి , ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, జీకే ఓ సి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ మధుకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాసరావు, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుతరామయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా నియమావళిని ఉల్లంఘిస్తే ఇక ఉపేక్షించం: డిఎస్ పి రెహమాన్

కొత్తగూడెం క్రైమ్ / జనవరి 6, ( ప్రజాజ్యోతి) రోడ్డు భద్రతా నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రమాద ర హిత జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా నిలబెట్టెందుకు పోలీస్ శాఖకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించే భద్రతానియమావళిని పాటిస్తే ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఇంటి యజమాని రోడ్డు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం అంతా కష్టాలు ఎదుర్కొంటుందని అన్నారు. అందుకే పోలీసులు చెప్పే






రోడ్డు భద్రతా మీ ప్రాణాలకే భరోసా అని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని వాహనదారులకు సూచనలను, సలహాలను ఇచ్చారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి పలు వాహనాలను నడుపుతున్న వాటిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పోలీసులు అంటే స్నేహితులమేనని, పోలీస్ శాఖ ప్రతీ మాటలు శ్రద్ధగా విని మీ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలు నడిపే వారిపై పోలీసులు తప్పక చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వకుండా వారి వారి తల్లితండ్రులు జాగ్రత్త పడాలని జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జరిగే జాతీయ రోడ్డు భద్రతా నియమావళిని అనుసరింరచి ప్రతీ ఒక్కరూ సహకరించచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో విద్యార్థుల ప్రాణాలకు భద్రత ఎంత...? భరోసా ఎంత...?

### యాజమాన్యం ఒత్తిడితో తనువు చాలిస్తున్న విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి / జనవరి 06, ( ప్రజాజ్యోతి) : కుటుంబ భారాన్ని మోస్తూ కొందరు తల్లితండ్రులు పిల్లల ఉన్నత చదువు కోసం అనేక కష్టాలు పడుతుంటారు. కుటుంబంలో చదువుకున్న ఆ కొడుకు కలెక్టరో.. ఇంజనీరో.. కావాలనిన కలలు




కంటున్నారు. తల్లితండ్రులకు ఎంతటి కష్టం ఎదురైనా కష్టాన్ని ఇష్టంగా భావించి కన్నీళ్లు దిగమింగుకుని ఆ పిల్లల చదువు కోసం చమట చుక్కలు దారపోసి కళాశాలలకు పంపిస్తున్నారు. ఇంతటితో బాగానే ఉన్నప్పటికీ ఆ కళాశాల యాజమాన్యపు ఒత్తిడే విద్యార్థుల పాలిట యమపాశాలై వేదింపుల రూపంలో ఉసురు తీస్తున్నాయి. లేని పోని గొప్పలకు పోయి కాలేజీ ర్యాంకులతో అనేక వ్యాపార ప్రకటనలు ఇస్తూ విద్యనే వ్యాపారంగా మలుస్తూ ఆ భారాన్ని కాస్త విద్యార్థులపై వేస్తూ ఫీజుల రూపంలో రక్తాన్ని పీడిస్తూ విద్యార్థుల మనోవేదనకు గురిచేస్తూ ఎవరికి చెప్పకుండా విద్యార్థుల బాధలను భరిస్తూ గోప్యంగా తనువు చాలించే పరిస్థితికి కారణమవుతున్నాయి. అక్షర జ్ఞానాన్ని పెంపొందించాల్సిన కళాశాలలు విజ్ఞత ను మరిచి ఆ కళాశాలలే యమపాశాలై ఉసురు తీసే పరిస్థితికి కారణమవుతున్నాయి. అమ్మ కళాశాలకు వెళ్లోస్తానని ఇంటి నుంచి ఎంతో కులాసాగా బయలు దేరిన కొందరు విద్యార్థులు క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేందుకు ఆయా కళాశాలల యాజమాన్యం ఎంత బాధ్యత వహిస్తున్నారు. ఎంతటి భరోసాను ఇస్తున్నారు అని ఆలోచిస్తే విద్యార్థుల తల్లితండ్రులకు ప్రశ్నార్థకమే .

**కలిచి వేసిన నలంద కళాశాల సంఘటన**

చదువులమ్మ ఒడిలో పెరిగిన మెరిట్ విద్యార్థి తల్లితండ్రులు పడుతున్న కష్టాన్ని మదిలో తలుచుకుని తాను ఏదో ఒకటి సాధించాలనే తపనతో సరస్వతి పుత్రుడుగా పేరుగాంచాడు. పదవ తరగతిలో పదికి పది మెరుగైన ఫలితాన్ని సాధించిచ అబ్బురపరిచాడు.దీంతో ఆ విద్యార్థి తల్లితండ్రుల ఆనందానికి అవదులు లేవు. దళిత కుటుంబంలో పుట్టిన ఆ విద్యార్థి చదువుకున్న చదువును బట్టి దశ దిశ మారుతుందని ఆనందించే లోపే అనుకోని సంఘటనతో అనంత లోకానికి వెళ్లాడు. ఆ విద్యార్థి మృతికి కారణమేంటో తెలియదుకాని ప్రయోజకుడు అవుతాడని తన తనయుడు గుట్టు చప్పుడు కాకుండా తన తాత ఇంట్లోనే ఆత్మ హత్యకు పాల్పడ్డాడంటే అందుకు కారణం కళాశాల యాజమాన్యం ఒత్తిళ్లే కారణమని తన బిడ్డ బలవన్మరణానికి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని ఆదివారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన శనగ రామ్ పవార్ నలంద కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి లక్ష్మణ్ చిన్నాపటి ఉద్యోగం చేస్తూ కష్టపడి చదివిస్తున్నారు. అయితే విద్యార్థి క్లాస్ లో ఫస్ట్ , చదువుల్లో ఫస్ట్ , జీవించడంలో లాస్ట్ కావడంతో తల్లితండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**కొంప ముంచిన కళాశాల స్టార్ గ్రూప్**

విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యం వేదింపులే కారణమని యాజమాన్యం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్టార్ గ్రూపే మృతికి



కారణమని తండ్రి లక్ష్మణ్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. చదువుల్లో రాణిస్తూ అందరిలో ముందుండే వారని స్టార్ గ్రూఫ్ గా ఏర్పాటు చేసి ఆయా విద్యార్థులను ఆ గ్రూఫ్ లో వేస్తున్నారు. అనుకోని సమయంలో ఇబ్బందుల్లో విద్యార్థులు గైర్హాజరైతే స్టార్ గ్రూప్ నుంచి తొలగించి జనరల్ సెక్షన్ గ్రూప్ లోకి నెట్టి వేస్తున్నారు. దీంతో శనగ రామ్ పవార్ ఆత్మన్యూన్యతకు లోనై ఆత్మ హత్య చేసుకునేందుకు ఇదే బలమైన కారణమని విద్యార్థుల తల్లితండ్రులు గట్టిగా వాదిస్తున్నారు. ఏది ఏమైనా విద్యార్థి ఆత్మహత్య వెనుక కళాశాల యాజమాన్యమే కారణమా..ర్యాంకుల కోసం వేదింపులే ప్రథమమా .. అనే అనేక సందేహాలు ఉద్భవిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ చదువులో ఎదిగి భవిష్యత్తులో రాణించాల్సిన తన కొడుకు సగ జీవితంలోనే తనువు చాలించడం ఆ తల్లితండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. కళాశాల ఎంపిక పట్ల విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆలోచించి అడుగులు ముందుకు వేయాలి... తల్లితండ్రులు తస్మాత్ జాగ్రత్త..

## రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన

### 2 లక్షల రుణ మాఫీ,బరోసా 15 వేలు తక్షణం అమలు చేయాలి

### ప్లే కార్డులు, నల్ల రిబ్బెన్ లతో రైతు నినాదాలతో నిరసన

**కల్లూరు జనవరి 06(ప్రజా జ్యోతి):** పట్టణంలోని మెయిన్ సెంటర్ లో డా.బి.అర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బిఅర్ఎస్ రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా 15 వేలు,రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూ రైతులు,బిఅర్ఎస్ నాయకులు ప్లే కార్డు లు చేత భూని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.బిఅర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిందో ఆయా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వారు చేసే పథకాలు అమలు కంటి తుడుపు చర్యలే తప్ప,రైతులకు కానీ,సామాన్య ప్రజలకు గానీ పూర్తి స్థాయిలో అందటం లేదని అందుకు ఉదాహరణలే రైతు ఋణ మాఫీ 2 లక్షలు,రైతు భరోసా రూ.15వేలు రైతు కూలీలకు 12 వేలు,ప్రతి మహిళలకు 2500 వంటి పథకాలు నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడమేననీ అన్నారు. మాటలగారడీలతో అరచేతిలో వైకుంఠం చూపించిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందనీ విమర్శించారు.

ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా ఇచ్చిన హామీలన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ మాజీ ఎంపిపీ బీరవల్లి రఘు,రై.స.స.మండల మాజీ కన్వీనర్,సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వర రావు, ఏఎంసి మాజి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,బిఆర్ ఎస్ మండల యూత్ అద్యక్షులు పెడకంటి రామకృష్ణ,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,సీనియర్ నాయకులు మేకల కృష్ణ,మచ్చా హనుమంతరావు,కొరకొప్పు ప్రసాద్,సరాబు వేంకటేశ్వర రావు, ఉబ్బన వెంకటరత్నం,మైనార్టీ సెల్ మండల అద్యక్షులు సయ్యద్ రావూఫ్,వల్లభనేని రవి,అజ్మీరా జమలయ్య,మాజీ సర్పంచ్ లు రావి సూర్య నారాయణ,భానోత్ కృష్ణ,గంగవరపు వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి అనూష వెంకట రెడ్డి,బుర్రి నరసింహారావు,శీలం పుల్లారెడ్డి , నందిగాం ప్రసాద్,కుక్కా ఆంజారావు,కువ్వారపు విజయారావు,మోదుగు వీరయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ లు కట్టా అర్లప్ప,కొంగల లెహం,మోర్తాల పిచ్చిరెడ్డి,వార్డు సభ్యులు కొత్తపల్లి వేంకటేశ్వర్లు,దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్,పాలడుగు శంకర్ రావు,ఎస్టీ సెల్ నాయకులు భానోత్ లక్ష్మణ్ నాయక్,వాసిని నారాయణ రావు,భాణోత్ కృష్ణ (నేపాల్),ఎనుమల రాంబాబు, బోల్లం వెంకటేశ్వర్లు,బి. బంతిరామ్, సిరసాని రాజు,ఖమ్మంపాటి నాగేశ్వర రావు,బాలస్వామి, యాకోబు పట్టణ,గ్రామ శాఖల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ



ఇల్లందు/ జనవరి 6,( ప్రజాజ్యోతి) : సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఉపరితల గనుల పరిసర ప్రాంతాల యువకులు , భూనిర్వాసితులు, వారి పిల్లలకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ గా శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ గా శిక్షణకు 10వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియాలోని యంవిటి కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు (విద్యార్హత, కుల ధృవీకరణ పత్రం, వయసు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్సు) లతో ఈనెల 15 లోపు ధరఖాస్తులు అందజేయాలని కోరారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు శుభాకాంక్షలు

### 2025 క్యాలెండర్ అందించిన ఆర్యవైశ్య ప్రముఖులు

జూలూరుపాడు/ జనవరి 6 (ప్రజా జ్యోతి) : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను ఆర్యవైశ్య ప్రముఖులు



ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు లు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువలతో సత్కరించి బాలాజీ క్యాలెండర్ను అందజేశారు. ఆయురారోగ్యాలతో తులతూగాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించి అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషిచేసి మరింత పేరు ప్రతిష్టతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రతా మీ ప్రాణాలకు భరోసా

### మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ మనోహర్

కొత్తగూడెం క్రైమ్/ జనవరి 6 , ( ప్రజాజ్యోతి) : రోడ్డు భద్రతా పాటిస్తే మన ప్రాణాలకే భరోసా అని నియమావళిని ఎవరు ఉల్లంఘించరాదని అలాంటి వాహనదారులపై జిల్లా రవాణా శాఖ చర్యలు చేపడుతుందని కొత్తగూడెం మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ దారా మనోహర్ తెలిపారు. సోమవారం వెహికిల్ టెస్ట్ కార్యాలయంలో పలు వాహనదారులకు



జాతీయ రోడ్డు భద్రతావారోత్సవాల సందర్భంగా చేపట్టిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతీ వాహన దారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని రోడ్డు భద్రతను ఉల్లంఘించి ప్రాణాల మీదకు తెచ్చుకోకుడదని తెలిపారు. ప్రమాద రహిత దేశంగా నిర్మించాలంటే ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతను పాటించాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు లేకుండా ప్రయాణం చేయరాదని అతిగా మద్యం సేవించి ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తిస్తే సంబంధిత వాహనదారుల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు వారోత్సవాలను పురస్కరించుకుని ప్రతీ రోజు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కొంతమేరకైనా చైతన్యం కలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీ వో కార్యాలయ హెూం గార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలలో క్రాంతి విద్యార్థుల ప్రతిభ..

### అభినందించిన కరస్పాండెంట్ రవికుమార్..

తల్లాడ,(వైరా), జనవరి 6 ( ప్రజా జ్యోతి న్యూస్ ): ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యువజన ఉత్సవాలలో వైరా క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ పోటీలలో




బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ విభాగంలో వ్యాసరచన పోటీల్లో జాలాది అనూష ప్రథమ , పెట్రాట్రిక్ పోయెమ్ విభాగంలో ఎస్కె నగీన ప్రథమ , రంగోలి పోటీల్లో కే తిరుపతమ్మ ద్వితీయ , పోస్టర్ పెయింటింగ్ విభాగంలో నిఖిలేంద్ర ద్వితీయ, క్విజ్ పోటీల్లో ఎస్ కే రియాజ్, భాగ్యలక్ష్మి, విష్ణు తృతీయ, ఎలక్యూషన్ పోటీల్లో ఈ ప్రవీణ్ తృతీయ బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు , ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ బకాసురులనుండి ప్రభుత్వ స్థలాలను రక్షించాలి: సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి డిమాండ్

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను రక్షణ కల్పించాలని సిపిఐ నాయకులు బెజవాడ రవి డిమాండ్ చేశారు మధిరలో వివిధ ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూముల వివరాలను తెలియజేశారు బెజవాడ రవి మధిర పట్టణంలో హిందూ స్మశానవాటికకు సంభందించిన 10 ఎకరాలు 26 కుంటల భూమిలో కొంతభాగాన్ని. 2)మధిర %రాజ% కాలనీ నుండి మార్కెట్ యార్డ్ వరకూ గల డొంకను. మధిర చెరువు అలుగు, పక్కనగలకడొంకనుభరత్ కాలేజీ దగ్గర ఉన్నటువంటి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి చెందిన షుమారు 2 ఎకరాల భూమిలో కొంతభాగాన్ని. కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రియాలెస్టేట్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని, అట్టి ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని బెజవాడ రవి డిమాండ్ చేశారు.ఈరోజు ప్రజావాణి సందర్భంగా మధిర తహసీల్దార్ ఆఫీస్ నందు మధిర తహసీల్దార్ కి సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహాయకార్యదర్శి మంగళగిరి రామానుజం, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు సిరివేరు శ్రీను పాల్గొన్నారు.



